నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
ఆదివారం | ఫిబ్రవరి 11, 2024 | www.navatelangana.com

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష


పరీక్ష నిర్వహణను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్

నవతెలంగాణ-నిజాంసాగర్

జవహర్‌లాల్ నవోదయ విద్యాలయాల్లో 9వ, 11వ తరగతుల్లో ప్రవేశాలకు శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ప్రిన్సిపాల్ సత్యవతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో మొత్తం 11 సెంటర్లను ఏర్పాటు చేశామని అందులో 9వ తరగతి ప్రవేశ పరీక్షకు మొత్తం 1505 మంది దరఖాస్తు చేసుకోగా అందులో 899 మంది పరీక్షకు హాజరయ్యారని ఆమె తెలిపారు. అలాగే 11వ తరగతి ప్రవేశ పరీక్షకు మొత్తం 1445 మందికి 990 మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ఆమె తెలిపారు.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 11 మంది తహసీల్దార్‌లు బదిలీ

- పలువురు నాయబ్ తహసీల్దార్‌లు సైతం..

నవతెలంగాణ-మోపాల్/కంఠేశ్వర్

లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 11 మంది తహసీల్దార్‌లను బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. కామారెడ్డి జిల్లాలోని తాడ్వాయి, కామారెడ్డి కలెక్టరేట్ సూపరిటెండెంట్, నసురుల్లాబాద్, లింగంపేట్, గాంధారి, డోంగ్లి మండలాల తహసీల్దార్‌లు ఇతర జిల్లాలకు బదిలీ అయ్యారు. ఇక నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్,, బోధన్ ఆర్డీవో, కలెక్టరేట్‌లలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న ప్రవీణ్‌కుమార్, సతీశ్‌రెడ్డి, విఠల్, రషీద్, వేణుగోపాల్‌ను కామారెడ్డి, నిర్మల్ జిల్లాల్లోని పలు మండలాలకు తహసీల్దార్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. వీరితో పాటు పలువురు నాయబ్‌తహసీల్దార్‌లు సైతం బదిలీ అయ్యారు. రిటైర్‌మెంట్ కాబోతున్న డిచ్‌పల్లి తహసీల్దార్ రాజేందర్, రెంజల్ - రాంచందర్‌ను సూపరింటెండెంట్‌లుగా నియమిస్తూ ఎన్నికల విధుల నుంచి తప్పించారు.

కౌలు రైతులకేది భరోసా..?


అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెడుతున్న ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క

- విద్యారంగంపై కొత్త ప్రభుత్వానిది అదే నిర్లక్ష్యం
- రాష్ట్ర బడ్జెట్‌పై పలువురి పెదవి విరుపు
- ప్రజాపాలన బడ్జెట్ అంటూ పలువురి కితాబు

నవతెలంగాణ-విలేకరులబృందం

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై పలువురు పెదవి విరిచారు. ముఖ్యంగా కౌలు రైతులకు భరోసా పథకం అమలు చేస్తామని చెప్పి బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని వ్యవసాయ, రైతు సంఘాల నాయకులు మండిపడ్డారు. ఎన్నికల్లో హామీ ఇచ్చి గద్దెనెక్కినంక పైపై మాటలు చెబుతున్నారని విమర్శించారు. ఇక విద్యారంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధుటు కేటాయిస్తామన్న హామీని సైతం నిలబెట్టుకోలేదని విద్యార్థి సంఘాల నాయకులు విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పెండింగ్ బకాయిల ఊసె ఎత్తలేదని మండిపడ్డారు. కాగా రాష్ట్ర ప్రభుతం ప్రజాపాలన బడ్జెట్ ప్రవేశ పెట్టినట్టు కాంగ్రెస్ నాయకులు అభివర్ణించారు.

రాష్ట్ర అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశ పెట్టారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వచ్చే ఆర్థిక సంవత్సరంలో తొలి మూడు నెలల కాలానికి సంబంధించిన కేటాయింపులే ఉన్నా.. ఏడాది మొత్తానికి అంచనాలు ప్రకటించారురు. రూ.2,75,891 కోట్లతో 2024-25 బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. ఆరు గ్యారెంటీల కోసం రూ.53,196 కోట్లు అంచనా వేస్తున్నట్లు ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. గృహ జ్యోతికి రూ.2418 కోట్లు, విద్యుత్ సంస్థలకు 16825 కోట్లు, గృహ నిర్మాణానికి 7740 కోట్లు, నీటి పారుదల శాఖ కు 28024 కోట్లు పెడుతున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. రాష్ట్ర బడ్జెట్‌పై జిల్లాలో పలువురు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

కౌలు రైతులను నిరాశ మిగిల్చిన బడ్జెట్

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్



నవతెలంగాణ-ఆర్మూర్

కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ కౌలు రైతులకు నిధులు కేటాయించ లేదు. ఎన్నికల సమయంలో కౌలు రైతులను ఆదుకుంటామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇప్పుడు బడ్జెట్లో నిధులు కేటాయించ లేదు. కౌలు రైతుల పరిస్థితి ఏంటి? ఇటీవల అకాల వర్షాలతో పంట నష్టం జరిగిందని, ఇప్పటికైనా పునరాలోచించాలి.

వ్యవసాయ కూలీలని పట్టించుకోని బడ్జెట్

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్రాములు



నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎన్నికల మానిపెస్టోలో ప్రకటించిన హామీలను బడ్జెట్లో ప్రస్తావించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఉపాధి కూలీలకు రోజు 200 రూపాయలు కూలి, 200 పనిదినాలు కల్పిస్తామన్న హామీ ప్రస్తావనే లేదు. వ్యవసాయ కార్మికులందరికీ సంవత్సరానికి 12వేలు ఇస్తామన్న విషయాన్ని బడ్జెట్లో ప్రస్తావించలేదు. కౌలు రైతులకు రైతు భరోసా పథకం అమలు చేస్తామని పైపై మాటలు చెప్పారు. స్పష్టత ఇవ్వలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి కేరళ పద్ధతిలో ఉపాధి హామీ పథకాన్ని నడపాలి. రోజు కూలి 600 ప్రకటించాలి 200 దినాలు ప్రకటించాలి. ఉచిత బీమా పథకాన్ని వ్యవసాయ కూలీలకు వర్తింపచేయాలి. నిరుపేదలైన ప్రతి ఉపాధి ఉపాధి కూలీకి ఇళ్ళ స్థలమిచ్చి ఇండ్లు నిర్మించేలా ఈ బడ్జెట్లో పెట్టాలి. ఆరు గ్యారెంటీల అమలుకు రేషన్ కార్డుని ప్రధానంగా చూపిస్తున్నారు. కానీ, గత ప్రభుత్వం సమగ్ర సర్వే పేరుతో నిజమైన పేదల రేషన్ కార్డులే రద్దు చేయబడ్డాయి. ఇంకా అర్హులు చాలామంది ఉన్నారు. వెంటనే రేషన్ కార్డుల జారిని చేపట్టాలి. అందరికీ 6 గ్యారంటీలు వర్తించేలా ఈ బడ్జెట్‌లో ఆమోదించాలి.

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అన్యాయం

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముదాం అరుణ్



నవతెలంగాణ-కామారెడ్డి

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందనీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముదాం అరుణ్ అన్నారు. కేవలం బడ్జెట్లో విద్యారంగానికి 7.8శాతం నిధులు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం చేతులు విదిల్చిందని అన్నారు. గత ప్రభుత్వం 6శాతం నిధులు కేటాయిస్తే ఈ ప్రభుత్వం కేవలం ఒక శాతం మాత్రమే పెంచి నిధులు కేటాయించిందనీ, ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు మొండి చేయి చూపిందన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లకు నిధులను కేటాయించకుండా విద్యార్థులను మోసం చేసిందనీ, వెంటనే బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఎన్ఎస్ఎఫ్ ఫ్యాక్టరీకి నిధులేవి..?

నవతెలంగాణ-బోధన్


కుమార స్వామి

రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో పరిశ్రమలకు రెండున్నర వేల కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. కానీ నిజాం షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ కు కానీ, వాటి అభివద్ధికి గానీ ఎలాంటి నిధులు కేటాయించలేదు. దాంతో కార్మికులను మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం మభ్యపెడు తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. రెండు నెలల్లో నిజాం షుగర్ ఫ్యాక్టరీని పునరుద్ధరిస్తామని కొన్ని రోజుల క్రితం ప్రభుత్వం ప్రకటించి కమిటీని వేశారు. కానీ ఇది లోక్ సభ ఎన్నికల కోసం చేస్తున్న నాటకమని భావిస్తున్నాం.

విద్యారంగానికి నిధులు హర్షణీయం : బీసీటీయూ

నవతెలంగాణ-కంఠేశ్వర్


వినోద్‌కుమార్

తెలంగాణ బడ్జెట్లో విద్యారంగానికి పెద్ద ఎత్తున నిధులను కేటాయిం చడం అర్షనీయం. ప్రతి మండలానికి కార్పొరేట్ స్థాయిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తా మనడం హర్షణీయం. 55శాతం ఉన్న బిసిల అభివద్ధికి, బిసి సంక్షేమానికి అతి తక్కువ బడ్జెట్ కేటాయించడం తీవ్ర నిరాశకు గురి చేసింది. కావున ప్రభుత్వం ఆలోచించాలి.

విద్యారంగానికి అరకొర నిధులా?

- పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడం సరైనది కాదని, బడ్జెట్ ను సవరించి నిధులు పెంచాలి కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చింది. కానీ బడ్జెట్లో 31389 కోట్లు మాత్రమే కేటాయించింది. మొత్తం 2,75,891 బడ్జెట్లో ఇది కేవలం 11.3 శాతం నిధులు మాత్రమే. ఎప్పటినుండో విద్యావేత్తలు, మేధా వులు, విద్యార్థి సంఘాలు విద్యారంగం బాగుపడా లంటే కనీసం విద్యారంగానికి బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలని కోరుతున్నారు. కానీ నేటి బడ్జెట్‌లో అరకోరా నిధులు కేటాయించడం చూస్తే రేవంత్ రెడ్డి సర్కారు కూడా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తోందని అర్థమవుతుంది. బడ్జెట్ సవరించి 30 శాతం నిధులు కేటాయించాలి.

ప్రజల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ప్రజాప్రభుత్వం

- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారి ప్రజలకు మేలు జరిగే విధంగా బడ్జెట్లో కేటాయింపులు జరిగాయి. ఇచ్చిన మాటకోసం ఆరు గ్యారెంటీలు అమలు చేయడానికి రూ.53,196 కోట్లు కేటాయించడం అభినందనీయం. రైతులను ఆదుకోవ డానికి త్వరలోనే రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పడం, వ్యవసాయానికి భారీ నిధులు కేటాయించడం రైతన్నకు మరింత ఊరటను కల్పిస్తుంది. ప్రజల క్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది.

గత పాలకుల తీరే..

- ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి సిద్దాల నాగరాజు



నవతెలంగాణ-ఆర్మూర్

కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసింది. ఫీజు రీయింబర్స్ మెంట్స్, మెస్ ఛార్జీలపై స్పష్టత కరువు అయింది. యూనివర్శిటీలు అభివృద్ధికి నిధులు శూన్యం. అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.8శాతం మాత్రమే కేటాయించింది. అంటే విద్యారంగానికి 21,389 కోట్ల రూపాయలు కేటాయించింది. గత బడ్జెట్‌తో పోల్చినప్పుడు కేవలం 2,296 కోట్లు విద్యారంగానికి పెరిగినట్లు ఉన్నా మొత్తం బడ్జెట్ పోల్చినప్పుడు పెరిగింది ఇది చాలా తక్కువ. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య మాత్రం అభివద్ధి కాదని భావిస్తున్నాం.

బడ్జెట్‌లో విద్యారంగానికి కోత

- భారతీయ విద్యార్థి మోర్చ రాష్ట్ర కార్యదర్శి జివియం విఠల్



కామారెడ్డి : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పిన ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగనికి 7.8 శాతం కేటాయించడం సిగ్గుచేటు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు ఈ ప్రభుత్వం అలాగే చేయడం సరైన పద్ధతి కాదు. ఎప్పటినుండో విద్యావేత్తలు, మేధావులు, విద్యార్థి సంఘాలు విద్యారంగం బాగుపడాలంటే బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. నేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ చూస్తే విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని స్పష్టంగా అర్థమవుతుంది.

బిజెపి మతోన్మాదాన్ని వ్యతిరేకించండి

- వ్యకాస రాష్ట్ర సహాయ కార్యదర్శి బొప్పని పద్మ


మాట్లాడుతున్న బొప్పని పద్మ

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(వ్యకాస) రాష్ట్ర బృందం భూ పోరాట కేంద్రాన్ని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బొప్పని పద్మ మాట్లాడుతూ.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపాధి చట్టాన్ని నీరు కారుస్తుందని ఇప్పటికే దేశ ప్రజల ఆస్తులను సగానికి పైగా అమ్మి, మతం, కులం పేర్ల మీద దేశంలో మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు చేస్తుందన్నారు. జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు మాట్లాడుతూ.. ప్రజలు భూమి కోసం ఉద్యమించాలని పోరా టాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో అంబాల స్వరూప, వ్యకస రాష్ట కమిటీ సభ్యురాలు లోకిని స్వరూప, గోలెం లక్ష్మి, నర్సవ్వ, రుద్రబోయిన నర్సింలు, శ్యామల, రమణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'వందేమాతరంలో' వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి


సాంస్కృతిక పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

డిచ్‌పల్లి లోని వందేమాతరం ఉన్నత పాఠశాల 42వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులు గా అమెరికా నుండి వచ్చిన క్యాన్సర్ డాక్టర్ ఎన్ఆర్ఎ మెడికల్ కాలేజీ అండ్ జూనియర్ కాలేజీ డైరెక్టర్ కొండ్రగుంట బుచ్చయ్య హాజరై జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో 42 ఎళ్ళ క్రీతం ఇంగ్లిష్ పాఠశాలను ప్రారంభించి ఎందరో విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తిర్చి దిద్దిన ఘనత వందేమాతరం పాఠశాలకు దక్కిందన్నారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు డాక్టర్లు ఇంజనీర్లు గా ఎదిగారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నా యన్నారు. అనంతరం ఉపాధ్యయులను,పూర్వవిద్యార్థులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్మ జిల్లా అధ్యక్షులు ఎస్.జయసింహాగౌడ్, మండలవిద్యాధికారి పి.రాజాగంగారాం, కరస్పాండెంట్ మాథ్యూస్, ప్రిన్సిపాల్ విక్రాంత్, అధ్యాపక బృందం, పూర్వ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పల్లెల్లో భయం భయం

- కిడ్నాపర్లు వస్తున్నారంటూ వదంతులు
- సోషల్ మీడియాల్లో పాత క్లిప్పింగ్‌లు వైరల్
- కిడ్నాపర్లుగా భావించి అమాయకులపై దాడులు
- చట్టాన్ని ఉల్లంఘించి దాడులు చేస్తే చట్టరిత్యా కేసులు : పోలీసుశాఖ హెచ్చరిక
- అపరిచిత వ్యక్తులు సంచరిస్తే సమాచారం ఇవ్వాలి : పోలీసుల శాఖ
- పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచన



సాలూరలో అపరిచిత వ్యక్తిని స్తంభానికి కట్టేసి కొడుతున్న స్థానికులు.. నవీపేట్‌లో ఇటుక బట్టీ కార్మికులను..

నవతెలంగాణ-బోధన్

గ్రామీణ ప్రాంతాలు అంటేనే పచ్చని పంట పొలాలకు, ప్రశాంత వాతావరణానికి ప్రతీక. శ్రామిక జీవనానికి నిదర్శనంగా నిలుస్తాయి. కానీ ఆ పచ్చని పల్లెల్లో నేడు ఎటు చూసిన కిడ్నాపర్లు వచ్చారంటూ భయాందోళనలు నెలకొన్నాయి. ఇటీవల పలు సామాజిక మాధ్యమాల్లో చిన్నారులను కిడ్నాప్ చేసే ముఠా సంచరిస్తుందంటూ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అదే సమయంలో ఆర్మూర్‌లో ఓ బాలుడు కిడ్నాప్‌కు గురి కావడంతో గ్రామీణ ప్రాంతాలలో భయాందోళనలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఏ గ్రామంలో చూసినా కిడ్నాపర్లు వచ్చారంటూ వదంతులు వ్యాపించడంతో గ్రామాల్లో బిక్కుబిక్కుమంటు బతికే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ మధ్య కాలంలో ఆర్మూర్ పట్టణంలో సాలూర గ్రామానికి చెందిన సావిత్రి అనే మహిళ ఓ బాలుడిని కిడ్నాప్ చేస్తూ పట్టుబడిన ఘటన జిల్లా వ్యాప్తంగా కలకలం రేపింది. ఆ ఘటన జరిగినప్పటి నుండి భీమ్‌గల్, జక్రాన్‌పల్లి, ఇందల్‌వాయి, నవీపేట్ ప్రాంతాల్లో అపరిచిత వ్యక్తులు కనబడితే వారిని కిడ్నాపర్లు వచ్చారంటూ కలకలం చెలరేగాయి. దీంతో ఏ గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపెడితే గ్రామస్తులు వారిని అనుమానించే పరిస్థితులు ఏర్పడ్డాయి. కుటుంబ పరిస్థితుల వల్ల నిరుపేదలు ఒక ఊరి నుండి మరో ఊరికి రావడం, భిక్షాటన చేయడం, కూలి పనులకు రావడం దాంతో ఆకలికి తట్టుకోలేక జేబులో చిల్లి గవ్వలేక అక్కడక్కడ ఆడుక్కుంటారు. అలాంటి వారు కనబడిన కూడా వీరు కిడ్నాపర్లే అంటూ జనం భయపడుతున్నారు. వారిని అనుమానిస్తూ దాడులు చేసే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో ఆ నిరుపేదలు అనవసరంగా దెబ్బలు పడి ఆసుపత్రి పాలవుతున్నారు. ఈ ఘటనలపై జిల్లా పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ అబద్ధపు ప్రచారాలు చేయరాదని, వదంతులు వ్యాపింపచేయరాదని అలాంటి వదంతులు వ్యాప్తి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అయినా గ్రామాల్లో అదే పరిస్థితి ఉంది.

అపరిచిత వ్యక్తులను కిడ్నాపర్లుగా భావించి..

బోధన్ నియోజక వర్గంలోని నవీపేట్ మండలంలో రెండు రోజుల క్రితం ముగ్గురు వ్యక్తులను కిడ్నాపర్లుగా భావించి స్థానికులు పట్టుకొని చితకబాదారు. దాంతో వారు ఆసుపత్రి పాలయ్యారు. ఈ క్రమంలో వారిని పట్టుకుని విచారించగా స్థానికం గా ఇటుక బట్టీలో పనిచేస్తున్న కార్మికులని తేలింది. అలాగే ఇందల్వా యి, జక్రాన్ పల్లి మండలంలో అపరిచి త వ్యక్తులను చూసి కిడ్నాపరులుగా భావించి దాడి చేసే ప్రయత్నం చేయగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారిని అదుపులో తీసుకుని విచారించారు. అందులో ఒకరు యాచకురాలిగా, మరో ఇద్దరు కార్మికులుగా ఉన్నట్లు తేలింది. శుక్రవారం రాత్రి సాలూర మండల కేంద్రంలో ఓ వ్యక్తి అనుమానస్పదంగా కనబడటంతో అతనిని బంధించి దాడులు చేసే ప్రయత్నం చేయగా కొంతమంది బోధన్ రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆ వ్యక్తిని అదుపులో తీసుకుని విచారించారు. దీంతో అతను కోటగిరి మండలానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఆయన భార్య ఎటో వెళ్లిపోవడంతో ఆమెను వెతుక్కుంటూ సాలూరకు వచ్చాడని దాంతో చీకటి పడటంతో గ్రామంలో ఉండగా ఆయన్ను కిడ్నాపర్‌గా భావించి స్థానికులు బంధించారు. నిజామాబాద్ నగరంలో ఏడేళ్ల బాలుడు కిడ్నాప్‌కు గురవడంతో పోలీసులు అప్రమత్తమై బాలుడిని కిర్నాపర్ల నుంచి రక్షించారు. కంఠేశ్వర్ లో ఏడాదిన్నర బాలుడిని ఓ జంట రాత్రివేళ అపహరించడంతో జిల్లా పోలీసులు అప్రమత్తమై బాలుడిని మోర్తాడ్ సమీపంలో కనుగొన్నారు. తక్షణమే కిడ్నాపర్లను అదుపులో తీసుకున్నారు. ఇలా పలుచోట్ల అపరిచిత వ్యక్తులను చూసి కిడ్నాపర్లుగా భావించి స్థానికులు క్షణికావేశంలో దాడులు చేయడంతో వారు గాయలపాలుతున్నారు ఈ ఘటనలపై పోలీసు శాఖ అప్రమత్తమైంది.

చట్టాన్ని ఉల్లంఘించి దాడులు చేస్తే కేసులు చేస్తాం : బోధన్ రూరల్ సీఐ నరేశ్



బోధన్ నియోజకవర్గంలోని ఏ గ్రామంలో అయినా అపరిచిత వ్యక్తులు కనబడితే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని బోధన్ రూరల్ సిఐ నరేష్ పేర్కొన్నారు. ఎవరిని పడితే వారిని కిడ్నాపర్లుగా భావించి దాడులు చేస్తే చట్టరితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ఈ వదంతులపై అవగాహన కల్పిస్తున్నామని ప్రజలు ఎవరు భయపడవద్దని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కానీ, అపరిచిత వ్యక్తులు గాని కనపడినప్పుడు తప్పనిసరిగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. వారిని కిడ్నాపర్లుగా భావించి బంధించి దాడులు చేస్తే దాడులు చేసిన వారిని గుర్తించి తప్పనిసరిగా చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. చట్టాన్ని ఎవరు ఉల్లంఘించిన శిక్షార్హులవుతారని ఆయన పేర్కొన్నారు.

నూతన సిఐని కలిసిన ఎన్ఎస్‌యుఐ నాయకులు



నవతెలంగాణ-భీంగల్ రూరల్

భీంగల్ పట్టణ కేంద్రానికి నిర్మల్ జిల్లా నుండి ఇటీవల బదిలీపై వచ్చి సీఐగా బాధ్యతలు చేపట్టిన నాగపురి శ్రీనివాస్‌ను బాల్కొండ నియోజకవర్గానికి చెందిన ఎన్ఎస్‌యుఐ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు అరుగుల అక్షయ్, జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ రెహమాన్ బాల్కొండ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు ఎనుగంటి పృథ్వీరాజ్, మండల అధ్యక్షుడు పవన్, బాల్కొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మొండి దినేష్, నాయకులు జంగం అరుణ్, మండోరా ఆదర్శ్, రుతిక్, రాజు పాల్గొన్నారు.

ఘనంగా సంజీవరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మోపాల్



సెపక్ తక్రా జిల్లా ప్రధాన కార్యదర్శి, ఒలింపిక్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాదరి సంజీవరెడ్డి జన్మదినం సందర్భంగా శనివారం ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షులు ఈగ సంజీవ రెడ్డి స్వగృహంలో ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈగ సంజీవరెడ్డి, బొబ్బిలి నర్సయ్య, సెపక్ తక్రా రాష్ట్ర అధ్యక్షులు నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జిల్లా ఒలింపిక్ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ..గాదరి సంజీవరెడ్డి ఆయురారోగ్యలతో ఉండాలని సెపక్ తక్రా, వాలీబాల్‌కు చేస్తున్న సేవలను కొనియాడారు. మున్ముందు కూడా క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా డిసీసి బ్యాంక్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, ఈగ నర్సారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాల్ రెడ్డి, మార్టిన్, కబడ్డీ కోచ్ మీసాల ప్రశాంత్ కుమార్, మోపాల్ ఎంపీటీసీ ముత్తెన్న, గోపాలరెడ్డి, సయ్యద్, నవనీత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

ఏపీడి సంజీవ్ కుమార్‌కు నివాళి

నవతెలంగాణ-మోపాల్

ఏపీడి సంజీవ్ కుమార్‌కు మంచిప్పలో గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు శనివారం శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన ఉమ్మడి నిజామబాద్ జిల్లాలో ఎన్నో సేవలు చేశారని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలగానలి కోరుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్ధార్థ, మాజీ ఉప సర్పంచ్ జగదీష్, కోఆప్షన్ అజీమ్, మాజీ వార్డు సభ్యులు సాయి రెడ్డి, సంజీవ్, వీడిసి ప్రెసిడెంట్ నరేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వేంపల్లిలో జాతర మహొత్సవాలు

నవతెలంగాణ-ముప్కాల్

ఈ నెల 15 నుంచి 17 వరకు వేంపల్లి గ్రామంలోని "శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి" 19వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బ్రహ్మోత్సవాలను అంగరంగవైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జాతర బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఇదే గ్రామంలో వీరంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవం ఈ నెల 14న ఘనంగా చేపడుతున్నట్లు ఆలయ ధర్మకర్త జక్క రాజేశ్వర్ ఈ సందర్భంగా తెలిపారు. భక్తుల సౌకర్యార్థం అన్నదాన సత్రం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు గురుకులంలో ఐదవ తరగతికి అర్హత పరీక్ష

నవతెలంగాణ-ఎడపల్లి

మండల పరిధిలో గల తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బాల బాలికలకు అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సువాసినీరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 240 మంది బాల, బాలికలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. పరీక్షకు వచ్చేవారు 10గంటలకే పరీక్షకేంద్రానికి ముందుగానే చేరుకోవాలని ఆమె తెలిపారు. బాల, బాలికలు సౌకర్యం మేరకు తాగునీటి వసతితోపాటు మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ సుహాసినిరెడ్డి పేర్కొన్నారు. బాల, బాలికలు సకాలంలో హాజరై పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పరీక్ష కేంద్రం వద్ద పోలీసు బందోబస్తులతో పాటు 144సెక్షన్ అమల్లో ఉంటుంద తెలిపారు.

గృహ జ్యోతి లబ్ధిదారుల వివరాల సేకరణ

నవతెలంగాణ-మోపాల్

గృహ జ్యోతి పథకంలో లబ్ధిదారుల వివరాలను విద్యుత్ అధికారులు శనివారం సేకరించారు. కంజర, నర్సింగ్‌పల్లి, మోపాల్ తదితర గ్రామాలలో ఎలక్ట్రిసిటీ ఎఈ బాబా శ్రీనివాస్ దగ్గరుండి మరీ లబ్ధిదారుల నుంచి అప్లికేషన్ ఫారంను అనుసంధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎఈ బాబా శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందే అవకాశం ప్రభుత్వం కల్పించిందని. దీన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని పరిష్కరించే విధంగా చూస్తానని పేర్కొన్నారు.

భీంగల్ రూరల్: మండలంలోని జాగిర్యాల్ గ్రామంలో శనివారం గృహ జ్యోతి పథకంకోసం ఆధార్‌కార్డు, రేషన్ కార్డ్, ఫోన్ నెంబర్, ప్రజా పాలన రసీదు, మీటర్ నంబర్‌ను ఇంటింటికి వెళ్లి ఎలక్ట్రికల్ అధికారులు సేకరించారు. కార్యక్రమంలో భీంగల్ ఏఈ రూప్ సాయి, లైన్ ఇన్స్పెక్టర్ జాయిద్ ఖాన్, జగిర్యాల లైన్మెన్ దేవయ్య, బడాభీంగల్ లైన్మెన్ గంగారం పాల్గొన్నారు. విద్యుత్ శాఖ వారు మాట్లాడుతూ.. ఈ పథకానికి అవసరమైన పత్రాలను ఇంటిదగ్గర లేనివారు మీటర్ దగ్గర అతికించి వెళ్లాలని కోరారు.

పోచారం శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పొతంగల్

మండల కేంద్రంలో శనివారం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, ప్రముఖులు పాల్గొన్నారు.

చదువు పట్ల ఆసక్తి పెరిగేందుకు కృషి చేయాలి

- విజయ్ విద్యాసంస్థల అధినేత్రి డాక్టర్ అమృతలత

నవతెలంగాణ-ఆర్మూర్



రిబ్బన్ కట్ చేస్తున్న అమృతలత

పిల్లలకు చదువు పట్ల ఆసక్తి పెరిగేందుకు ఉపాధ్యాయులు కృషి చేయడం అభినందనీయమని విజయ్ విద్యాసంస్థల అదినేత్రి డాక్టర్ అమృతలత అన్నారు. పట్టణంలోని విజయ్ హైస్కూల్లో శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన, వెజిటేబుల్ కార్వింగ్‌లో కాయకూరలు, పండ్లు, గుడ్లను ఉపయోగించి వివిధ రకాల కళారూపాలు కాకరకాయతో మొసలీ, క్యారెట్, క్యాప్సికంతో తాటి చెట్లు, బీట్రూట్‌తో ఎలుక, బుడమకాయ, ద్రాక్షతో ముళ్ళపంది, పుచ్చకాయతో పూలబుట్ట, తాబేలు, అల్లికల విభాగంలో-పూసలతో పర్సులు, చేతి గాజులు, కమ్మలు, ఇంటిలో సుందరీకరణకు ఉపయోగించే వివిద రకాల వస్తువులును తయారు చేశారు. వాటినన్నింటినీ ఆమె పరిశీలించి ప్రశ్నలకు జవాబులను రాబట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేయడం వల్ల పిల్లలలో దాగివున్న అంతర్గత శక్తులు బయటకి వస్తాయని, చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటుకు తోడ్పాటు అందించిన ప్రధానోపాధ్యాయురాలిని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కవితాదివాకర్, ప్రైమరి క్లాస్ ఇంచార్జ్ ఎస్తర్ రాణి, ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మార్చ్ 3న పద్మశాలి సంఘం ఎన్నికలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా పద్మశాలి సంఘం ఎన్నికలు మార్చి 3న నిజామాబాద్ నగరంలోని పద్మశాలి ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్టు సంఘం జిల్లా అధ్యక్షుడు దీకొండ యాదగిరి చెప్పారు. శనివారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాదగిరి మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా పద్మశాలి సంఘం సలహాదారులు డాక్టర్ సత్యనారాయణను ఎన్నికల అధికారిగా నియమించినట్టు పేర్కొన్నారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శితో పాటు మొత్తం 21 పదవులకు ఎన్నికలు జరుపుతామన్నారు. ఈ నెల 14నుంచి 16వరకు నామినేషన్ల స్వీకరణ, 17న స్క్రూటినీ, 18నుంచి 19వ తేదీ వరకు ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే వారు ఎన్నికల అధికారి డాక్టర్ సత్యనారాయణకు నామినేషన్లు సమర్పించాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 2354 మంది ఓటర్లు ఉన్నారని యాదగిరి వివరించారు. జిల్లా సంఘంలో ఉన్న వ్యక్తిగత సభ్యులతో పాటు 297 గ్రామసంఘాలు, 81తర్పా సంఘాలు నామినేట్ చేసిన సభ్యులు మార్చి 3వ తేదిన జరిగే ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు. సమావేశంలో జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి పుల్లం హన్మాండ్లు, సలహాదారులు రాపెల్లి గురుచరణ్, కోశాధికారి గుడ్ల భూమేశ్వర్, సంఘం ప్రతినిధులు లక్కవత్రి దేవిదాస్, పోతుల నారాయణ, యేముల సూర్యప్రకాష్, కొండ గంగాచరణ్, చింతల గంగాదాస్ పాల్గొన్నారు.

16 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

- సమ్మె పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-విలేకరులు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ వ్యవసాయ కూరగాయల మార్కెట్ (ఏఎంసీ) దేశవ్యాప్త కార్మికుల సమ్మెకు హమాలీల సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ఐఎఫ్‌టీయూ నగర కమిటీ ఆధ్వర్యంలో హమాలి కార్మికుల సదస్సు నిర్వహించారు. బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ, మోడీ ప్రభుత్వం వైఫల్యాలపై చార్జ్ షీట్ ప్రకటించాలని ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చెయ్యాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఐఎఫ్టియు జిల్లా నాయకులు మురళి, ఎం.శివకుమార్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదేండ్లు అయినా రైతాంగ కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా పనిచేస్తోందన్నారు. హమాలీల రక్షణ కోసం ఒక సంక్షేమ బోర్డును కూడా ఏర్పాటు చేయలేని దుస్థితిలో ఈ కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. కార్యక్రమంలో ముల్లె హమాలి యూనియన్ అధ్యక్షులు మోహన్, నైట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాజు, హమాలీ కార్మికులు ఫెరోజ్, గంగాధర్, గంగాధర్, అన్వర్, ఇసుఫ్, సాయిలు పాల్గొన్నారు.

నవీపేట్: ఫిబ్రవరి 16 దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంద్ పోస్టర్లను నవీపేట్ మండల కేంద్రంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల మొండి వైఖరిని అవలంభిస్తూ కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్లను తీసుకురావడం వలన కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్త సమ్మెలో సంయుక్త కిసాన్ మోర్చ, రైతు సంఘాలు, వ్యవసాయ కూలీలు పాల్గొంటున్నాయని తెలిపారు. జిల్లాలోని కార్మిక వర్గాలు అధిక సంఖ్యలో హాజరై సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బద్దం పోశెట్టి, దేవకి, రాధా, డ్రైవర్ పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

బిఎల్ టియు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్

కంఠేశ్వర్: బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆధిపత్య కార్పోరేట్ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, కర్షక వర్గం దేశవ్యాప్త సమ్మెను చేపట్టిందని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ బి ఎల్‌టియు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ తెలిపారు. శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిఎల్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఈనెల 16న చేపట్టే దేశవ్యాప్త సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బహుజన వామపక్ష కార్మిక సంఘాలైన ఏఐసిటియు, బిఎల్‌టియు, బిఎఫ్‌టియు, టిఎఫ్‌టియు, టీబిసిటిసి, అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్యలు జాయింట్ యాక్షన్ కమిటి జేఏసీగా ఏర్పడి జాతీయ స్థాయిలో జరిగే సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చాయన్నారు. సమ్మె సందర్భంగా జిల్లా కేంద్రాల్లో సదస్సులు, రౌండ్ టేబుల్ సమావేశాలు, బైక్ ర్యాలీలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో బిఎల్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ బిఎల్‌టియు నాయకులు ప్రశాంత్, బి.ప్రసాద్, చిన్న గంగాధర్, అంజయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

16న దేశ వ్యాప్త కార్మికుల సమ్మె

బోధన్: 16న దేశ వ్యాప్తంగా నిర్వహించే కార్మికుల సమ్మెను, గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు వరదయ్య అన్నారు. శనివారం బోధన్ పట్టణంలో పార్టీ కార్యాలయంలో ఫిబ్రవరి 16 సమ్మె గోడ ప్రతులు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పోరేట్-మతతత్వ విధానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.



నవీపేట్ : సమ్మె పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను, సహజ వనరులను కార్పోరేట్ పరం చేస్తున్నారని విమర్శించారు. సింగరేణిని, ఎల్ఐసిని ప్రైవేట్ పరం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందన్నారు. సమ్మె హక్కును కాలరాస్తున్నదని పిఎఫ్, ఇఎస్ఐ వెల్ఫేర్ బోర్డులను నిర్వీర్యం చేస్తుందని, 12గంటల పని విధానం అమలులోకి తీసుకు వస్తుందని తెలిపారు. కనీసవేతనం రూ.26వేలు ఇవ్వడానికి బిజెపి ప్రభుత్వం అంగీకరించట్లేదన్నారు. 2014 స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధర కల్పించడం లేదని చెప్పారు. 16న దేశ వ్యాప్త సమ్మెను కార్మికులు, రైతులు, ప్రజలు జయప్రదం చేయాలని వరదయ్య పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సురేష్, సాయాగౌడ్, పేట సాయిలు, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెకు సంపూర్ణ మద్దతు

డిచ్‌పల్లి: దేశవ్యాప్త కార్మికుల సమ్మెకు తెలంగాణ యూనివర్సిటీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంపూర్ణ మద్దతును ప్రకటించారు. శనివారం యూనివర్సిటీ లోని ఆర్ట్ సైన్స్ కళాశాల వద్ద ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో యూనివర్సిటీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పి.బికోజి ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, సుప్రీం కోర్టు సమానపనికి సమాన వేతనం చెల్లించాలని ఆదేశాలు ఇచ్చిన అమలు కావడంలేదని అన్నారు. 17 ఏళ్ళ నుండి శ్రమ దోపిడికి గురవుతున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ అభివృద్ధి కోసం పొరుగు సేవల ఉద్యోగులు ఎంతో కృషి చేస్తున్నారని వివరించారు. అనునిత్యం చేస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వం వెంటనే ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయకుంటే సమ్మె తప్పదని హెచ్చరించారు. ఈనెల 16న దేశవ్యాప్త సమ్మెకు పొరుగు సేవల ఉద్యోగులు సంపూర్ణంగా మద్దతు ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు దివ కూమార్, ఉద్యోగులు, మధులిక, సురేష్, రవీందర్ నాయక్, బబ్లు, నవ్య, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు

- కిసాన్‌ఖేత్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి
- రైతులు వ్యాపారుల ఉచ్చులో పడొద్దు
- సామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



మాట్లాడుతున్న కిసాన్‌ఖేత్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి

ఎర్ర జొన్న రైతులను వ్యాపారులు మోసం చేయాలనుకుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని కిషన్ ఖేత్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్‌రెడ్డి అన్నారు. రైతులను మోసం చేసే వ్యాపారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఎర్రజొన్న పంట రైతుల చేతికి వచ్చిందని, ఎప్పటిలాగే వ్యాపారులు రైతులను మోసం చేసేందుకు సిద్ధమవుతున్నారన్నారు. మార్కెట్లో ఎర్రజొన్న పంటకు మంచి డిమాండ్ ఉందని, రైతులెవ్వరు తొందరపడి వ్యాపారుల ఉచ్చులో పడి తక్కువ ధరకు పంట అమ్ముకో వద్దని సూచించారు. గ్రామాల్లో వ్యాపారులు ఎర్రజొన్న పంటకు ధరను తగ్గించేందుకు డ్రామాలు చేస్తున్నారని తెలిపారు. ఈ విషయమై కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తే రెండు రోజుల క్రితం వ్యాపారులందరిని పిలిపించి మాట్లాడినట్లు తెలిపారు. బై బ్యాక్ ఒప్పందం ప్రకారం రూ.3వేల 500లకు తగ్గకుండా మార్కెట్‌ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒప్పందం ధర కంటే ఎక్కువగా ఉన్న వ్యాపారులు ఒప్పందం ప్రకారమే రైతులకు చెల్లిస్తామంటే కుదరదన్నారు. వ్యాపారులు గ్రామాల్లోకి రాకుండా వారి బినామీలను పంపి ఎర్రజొన్నకు ధర లేదని ప్రచారం చేసి, ధర తగ్గించి రైతుల నుంచి కొనుగోలు చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వ్యాపారులు రైతులను మోసం చేయాలని చూస్తే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని, చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చరణ్‌సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌లకు దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్వామినాథన్ సిఫారసులను అమలు చేసి, రైతు ఆదాయం రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారన్నారు. వెంటనే సామినాథన్ సిఫార్సులను పరిగణలోకి తీసుకొని పంటలకు మద్దతు ధర నిర్ణయించి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, కిషన్ ఖేత్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగెల ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోనగిరి భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్ హై స్కూల్‌లో దంత, కంటి వైద్య శిబిరం



ఆక్స్‌ఫర్డ్ హై స్కూల్‌లో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్‌నగరంలోని ఆక్స్‌ఫర్డ్ హై స్కూల్, జిఆర్ఎం సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత దంత, కంటి వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. జిఆర్ మెమోరియల్ సొసైటీ, ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఎల్లమ్మ గుట్ట, పట్టణవాసులకు ఉచిత దంత, కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సుమారు 300 మంది పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, కాలనీవాసులు, పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసి దంత, కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో ప్రముఖ దంత వైద్య నిపుణులు జమాల్పూర్ రాజశేఖర్, అలేఖ్య దంత పరీక్షలు నిర్వహించగా, డాక్టర్ ప్రజ్ఞ వల్లూరు కంటికి సంబంధించిన సమస్యల పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో తొలుత పాఠశాల నిర్వాహకులు మామిడాల మోహన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యార్థులకు, కాలనీవాసులకి వివిధ వైద్య శిబిరాలని ఏర్పాటు చేశామని, ఈసారి పట్టణ వాసులకు కూడా కలిపి ప్రత్యేకంగా శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం జి ఆర్ఎం సొసైటీ అధ్యక్షులు ముడాల నరేష్‌బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగం నుంచి విరమణ పొందిన తర్వాత వివిధ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్యార్థుల్లో ఉత్తమ గ్రేడ్ పొందిన విద్యార్థులకు, సమాజంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి వివిధ సందర్భాల్లో సన్మాన కార్యక్రమాలను నిర్వహిస్తుంటా మని తెలిపారు. చదువులో ఆటంకం కలుగుతున్న పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, పుస్తకాల వితరణ కూడా చేస్తుంటానని, కార్యక్రమాలను తన పెన్షన్ డబ్బుల నుంచి కేటాయించి నిర్వహిస్తుంటానని తెలిపారు.

ముఖ్యఅతిథిగా విచ్చేసిన 20 వ డివిజన్ కార్పొరేటర్ న్యాలం రాజు మాట్లాడుతూ.. ఆక్స్‌ఫర్డ్ పాఠశాల స్థాపించిన నుండి విద్యార్థులను తీర్చిదిద్దడమే కాకుండా చక్కటి సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులతో ఎన్నో ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తుందని, వాటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ అలేఖ్య దంత సమస్యలు, సంరక్షణపై విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. డాక్టర్ ప్రజ్ఞావల్లూరు కంటి సమస్యల పట్ల అవగాహన కల్పించారు. తదుపరి శిబిరానికి విచ్చేసిన డాక్టర్లను, ముఖ్య అతిథిని పాఠశాల యాజమాన్యం శాలువా, మెమోంటోతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిఆర్ఎం సొసైటీ కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి లక్ష్మీనారాయణ, పాఠశాల హెడ్ మాస్టర్ వి. రమణ, గంగాధర్, శ్రీశైలం, స్వప్న, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవు

- ఇంచార్జీ ఎస్సై మనోజ్ కుమార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇటీవలి కాలంలో ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్, యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాల ద్వారా చిన్న పిల్లల కిడ్నాప్‌లపై కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారనే విషయంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇందల్ వాయి ఇంచార్జీ ఎస్సై మనోజ్ కుమార్ అన్నారు. శనివారం ఇందల్ వాయి మండలంలోని సంస్థాన్ సిర్నపల్లి గ్రామంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో చిన్న పిల్లల కిడ్నాప్ అని బాగా వైరల్ కావడం వల్ల ప్రజలు భయబ్రాంతులకు గురిఅవ్వడం జరుగుతుందన్నారు. పోలీసులు చిన్న పిల్లల కిడ్నాప్‌లపై నిరంతరం పెట్రోలింగ్, గస్తీ ముమ్మరం చేసి ఏలాంటి సంగటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. కొంతమంది ఆకతాయిలు దీనిని అదునుగా చేసుకొని గ్రామాలోకి కొత్తవారు రాగానే ఎలాంటి విషయాలు తెసులుకోకుండా వారిపై దాడికి దిగడం, బంధించడం చేస్తున్నారని అన్నారు. ఇలా చేయడం చట్ట ప్రకారం నేరమన్నారు. ఇటీవల మూడు కిడ్నాప్ ఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. ఈ ఘటనల్లో కిడ్నాప్‌కు గురైన చిన్నారులందరినీ గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించినట్టు తెలిపారు. అనుమానితులను విచారిస్తున్న వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి వారిని కిడ్నాపర్లుగా చిత్రీకరిస్తూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దీంతో సామాన్యులు భయాందోళనలకు గురవుతున్నారు. ప్రతి ఒక్కరు తమ సోషల్ మీడియాలో ఇలాంటి పోస్టులను ఇతరులకు పంపే ముందు ఒక్కసారి నిజా నిజాలు తెలుసుకోవాలని, నిరాధారమైన పోస్టులను సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేస్తూ ప్రజలకు అభద్రతాభావం కలిగించే వ్యక్తులను గుర్తించి వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా చుట్టరికంగా లేదా ఏదైనా పనుల నిమిత్తం వచ్చిన వారిని అనవసరంగా బంధించకుండా, దాడి చేయకుండా అనుమానం ఉంటే డయల్ 100 కు గాని, పోలిస్ స్టేషన్ లో సమాచారం తెలపాలని అన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై మనోజ్‌కుమార్

కమ్యూనిటీహాల్ షెడ్‌కు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న తహసీల్దార్

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలోని హున్సా రహదారి పక్కన గల ఒంటి హనుమాన్ మందిరం వద్ద శనివారం ఎంపీపీ బుద్దె సావిత్రి తహసీల్దార్ మల్లయ్యతో కలిసి కమ్యూనిటీ హాల్ షెడ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ.. జిల్లా పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఎంపీ నిధుల ద్వారా మంజూరైన నాలుగు లక్షల రూపాయలతో ఈ కమ్యూనిటీ హాల్ షెడ్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ బుద్దె. సావిత్రి మాట్లాడుతూ.. హనుమాన్ భక్తుల సౌకర్యార్థం నిధులు మంజూరు చేసిన ఎంపి ధర్మపురి. అరవింద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ అల్లె. జనార్దన్, సాలూర మండలం బీజేపీ పార్టీ అధ్యక్షులు గోనె.ప్రవీణ్, హనుమాన్ మందిరం చైర్మన్ ఎల్మ.దత్తు, సాలూర గ్రామ పెద్దలు వెంకట్ పటేల్, అల్లె.రమేష్, కండెల.సంజీవ్, ముట్టెన్.ప్రకాష్, ఎం.నాగరాజు, ఇళ్తేపు.బొర్ర.గంగారాం, అల్లె. భాస్కర్, కొట్టల్.భాస్కర్, రాజు, పాల్గొన్నారు.

జలాల్‌పూర్‌లో క్రికెట్ టోర్నమెంట్

- ప్రారంభించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి
- ఉమ్మడి మండలాల్లో ఘనంగా జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-వర్ని

తెలంగాణ రాష్ట్ర మాజీ స్పీకర్, బాన్సువాడ నియోజకవర్గం శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఉమ్మడి మండలాలలో వర్ని, చందూర్, మోస్రా, రుద్ర మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. తదుపరి వర్ని సెంటర్లో భారీ కేకును కట్ చేసి నిరుపేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కస్తుర్బా సందర్శన

నవతెలంగాణ- రామారెడ్డి

మండల కేంద్రంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలను శనివారం జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. విద్యాభ్యాసం, మధ్యాహ్న భోజనం, వంట సరుకులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ, నాణ్యమైన విద్య బోధనలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



వంట సరుకులను పరిశీలిస్తున్న నా రెడ్డి మోహన్‌రెడ్డి

ఘనంగా విగ్రహాల ప్రతిష్టాపన

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో గల శ్రీ నిత్య ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో శనివారం నాగ, సరస్వతి విగ్రహాల ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాల ప్రతిష్టాపన నిర్వహించారు. అదేవిధంగా శ్రీ నిత్య అభయాంజనేయ స్వామికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఆలయ ధర్మకర్త గంపల వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు.



విగ్రహ ప్రతిష్టాపన చేసిన ఆలయ కమిటీ సభ్యులు

ఘనంగా శ్రీ సంత్ సేవలాల్ మహారాజు ఆలయ వార్షికోత్సవం



పూజలు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని సిద్దాపూర్ తండాలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, జగదాంబ దేవి ఆలయ 5వ వార్షికోత్సవం తండావాసులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం జగదాంబ దేవి ఆలయంలో అభిషేకము, వస్త్రాలంకరణ, పుణ్యవచనము, హెూమము, పూర్ణాహుతి, తీర్థ ప్రసాదము తో పాటు అన్నదాన కార్యక్రమం, బోనాలు నిర్వహించారు. అనంతరం మాజీ సర్పంచ్ సక్రు సింగ్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాండ నాయక్ బాల్ సింగ్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బధ్యానాయక్, కిష్టాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవి సింగ్, కారో భారీ చందల్ నాయక్ , ఆలయ అభివృద్ధి కమిటీ, తాండ వాసులు పాల్గొన్నారు.

సంతు సేవాలాల్ జయంతిని విజయంతో చేయండి

లింగంపేట్: ఈ నెల 15న సంతు సేవాలాల్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని లింగంపేట్ మండల బంజారా సేవా సంఘం అధ్యక్షులు గన్ను నాయక్ తెలిపారు. శనివారం లింగంపేట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15న సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంజారా అధ్యక్షులు గన్ను నాయక్ జనరల్ సెక్రెటరీ విఠల్‌నాయక్, అలాగే మాజీ అధ్యక్షుడు దేశ నాయక్ ఈశ్వర్ నాయక్ రవీందర్ నాయక్ సక్రు నాయక్ పెంట్యా నాయక్ గిరిజనులు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదానం చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-నిజామాబాద్

రక్తదాన ప్రాణదానంతో సమానమని టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ నిజామాబాద్ బ్రాంచ్ మేనేజర్ ప్రసాద్‌రెడ్డి అన్నారు. సంస్థ 23వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బ్రాంచ్‌లో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఆయుష్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సుమారు 50 నుండి 60 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సాయిరాం, అడ్వైజర్ లీడర్లు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

మండలాల వారీగా సదరం శిబిరాలు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న చిప్ప దుర్గాప్రసాద్

నవతెలంగాణ-కామారెడ్డి

అధికారులు, ప్రజాప్రతినిధులు, దివ్యాంగుల పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని వికలాంగులకు వస్తున్న సంక్షేమ పథకాలను అందించాలని విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు చిప్ప దుర్గాప్రసాద్ అన్నారు. శనివారం కామారెడ్డి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సదరం శిబిరాలు మండలాల వారీగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నెలలో 2,3 సార్లు నిర్వహించడం ద్వారా చాలా మంది దివ్యాంగులకు స్లాట్ బుకింగ్ కొరకు మీసేవ కేంద్రాల్లో ఇబ్బందులు పడుతున్నారనీ, మండల, నియోజకవర్గం వారిగా క్యాంపులు ఏర్పాటు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా దివ్యాంగుల సంక్షేమం కోసం రూ.6000 పెన్షన్, ఉచిత రవాణా సౌకర్యం, బ్యాక్‌లాగ్ ఉద్యోగాలు, ఉన్నత ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, 2016 దివ్యాంగుల చట్టం పూర్తి స్థాయిలో అమలు చేయాలని, ఈ అంసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టే బిల్లుకి ఆమోదం తెలుపాలని, బడ్జెట్‌లో 5 శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సబ్ కమిటీ డైరెక్టర్ గాడి నర్సింలు, బంటు స్వామి, రాజు, చిట్యాకి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

దళిత మహిళపై దాడి అమానుషం

- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య

నవతెలంగాణ-కామారెడ్డి

దళిత మహిళపై విచక్షణ రహితంగా దాడి చేయడం అమానుషమని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన సఖీ కేంద్రంలో ఉన్న బాధిత మహిళతో మాట్లాడిన అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. 5 రోజుల క్రితం రామారెడ్డి మండలం, ఇస్సన్నపల్లి గ్రామంలో దళిత మహిళపై జరిగిన దాడి చాలా బాధాకరం అని, దుర్మార్గమైన చర్య అని అన్నారు. అందరూ ముక్త కంఠంతో ఖండించాల్సిన చర్య అని అన్నారు. ఈ చర్య సమాజంలో ఒక మాయని మచ్చగ మిగిలిపోతుందని అన్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగించి దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఇప్పటికే కొంత మందిని రిమాండ్ చేయడం జరిగిందని, మిగతా వారిని రిమాండ్ చేయాలని పోలీసు శాఖ వారిని కోరామన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు నేనావత్ రామ్ బాబు నాయక్, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు, తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు భూమయ్య, బిఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బాలరాజ్, ఎమ్మార్పీఎస్ మహిళ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య

బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐలు

నవతెలంగాణ-దోమకొండ/రామారెడ్డి

బదిలీలపై వచ్చిన ఎస్ఐలు పలు మండలాల్లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొత్తగా వచ్చిన ఎస్ఐతో పాటు బదిలీపై వెళ్తున్న ఎస్ఐని స్థానిక పోలీస్ స్టేషన్‌ల సిబ్బంది సన్మానించారు.

బీబీపేట్ ఎస్ఐగా ప్రభాకర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. లింగంపేట్ నుంచి బదిలీపై వచ్చినట్టు సిబ్బంది తెలిపారు. బీబీపేట్ ఎస్ఐగా విధులు నిర్వహిం చిన అనిల్.. కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు.

దోమకొండ ఎస్ఐగా గణేశ్

దోమకొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గణేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఎల్లారెడ్డి నుంచి బదిలీపై దోమకొండకు వచ్చారు. గతంలోఇక్కడ పని చేసిన మురళి కామారెడ్డికి వీఆర్‌గా వెళ్లారు. శాంతి భద్రతల కోసం ప్రజలు సహకరించాలని ఎస్ఐ కోరారు.

రామారెడ్డి ఎస్ఐగా కొండ విజయ్

రామారెడ్డి : రామారెడ్డి నూతన ఎస్సైగా కొండ విజయ్ శనివారం బాధ్యతలను స్వీకరించారు. స్థానికంగా పనిచేసిన ఎస్సై సుధాకర్ బదిలీపై ఎస్పీ ఆఫీసుకు అటాచ్ చేయగా, ఆయన స్థానంలో పిట్లం ఎస్సైగా పనిచేస్తున్న కొండ విజయ్ బదిలీపై రామారెడ్డి ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టారు. బదిలీపై వెళ్తున్న సుధాకర్‌కు, నూతనంగా బాధ్యతలు చేపట్టిన విజయ్ కు పోలీస్ సిబ్బంది శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సుభాషిని, జమీందార్ దేవా గౌడ్, తదితరులు పాల్గొన్నారు,



రామారెడ్డి ఎస్సైని సన్మానిస్తున్న పలువురు



నిరసన చేస్తున్న బీడీ కార్మికుల ప్లాట్ల బాధితులు

కౌన్సిలర్ మొండి వైఖరి వీడాలి

- బీడీ కార్మికుల ప్లాట్ల బాధితులు

నవతెలంగాణ-కామారెడ్డి

13వ వార్డు కౌన్సిలర్ జాజావు శంకర్ రావు బీడీ కార్మికుల ప్లాట్ల బాధితుల పట్ల మొండి వైఖరిని వీడాలని బాధితులు అన్నారు. మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్ జాజవు శంకర్ రావు తన మొండి వైఖరిని నిరసిస్తూ శాంతియుత నిరసన దీక్ష గత ఏడు రోజులుగా నిర్వహిస్తున్నామని కౌన్సిలర్ నుంచి ఎలాంటి సమాధానం రావడం లేదన్నారు. టేక్రియల్ గ్రామానికి చెందిన, మేడుదుల రాజు, కుంటి పెద్ద బాలరాజు, పెద్ద పోతన్న గారి స్వామి, ఖ్యాతం రమేష్, గడ్డమీది సత్యనారాయణ, సుంకరి చిన్న బాలయ్య, కొత్తపల్లి స్వామి, జమాల్పూర్ లక్ష్మణ్ నిరసనలో పాల్గొని మాట్లాడారు. టేక్రియల్ గ్రామానికి చెందిన వార్డు కౌన్సిలర్ శంకర్ రావు బీడీ కార్మికుల ప్లాట్లు స్థలాలను అతని పేరు రిజిస్ట్రేషన్ చేసుకుని పేద ప్రజలకు ఇవ్వడం లేదన్నారు. నిరుపేద ప్రజలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత ఏడు రోజులుగా నిరసన దీక్ష చేపట్టినట్టు తెలిపారు. గ్రామానికి సంబంధించిన 24 ప్లాట్లు దళితులకు ఇచ్చిన సరే లేదా నిరుపేద ప్రజలకు ఇచ్చిన సరే గ్రామ సమక్షంలో నిర్ణయించి చర్చించి ఇవ్వాలని కోరారు. దీని పైన తాము ఏ రాజకీయం చేయదలచుకోలేమని, కౌన్సిలరే స్వయంగా నిరసన దీక్ష కాడికి వచ్చిన సరే లేదంటే ఇంకా వేరే దగ్గరకి వచ్చిన మాట్లాడానికి తాము సిద్ధంగా ఉన్నామని, నిరుపేద ప్లాట్లు వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొత్తపల్లి శంకర్ నరేష్, మద్దికుంట బాలరాజు, కుంటినరీ గణేష్, మద్దికుంట చిన్న బాల్ రాజు, గడ్డం అంజన్న, సిద్ధ రాములు, పాల్గొన్నారు.

జేసీబీ, ట్రాక్టర్‌లు పట్టివేత

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండలంలోని రాజుల గ్రామ శివారులో అనుమతులు లేకుండా మొరం తవ్వకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవీందర్ అక్కడికి చేరుకొని జెసిబి, రవాణా చేస్తున్న నాలుగు మొరం ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. తదుపరి చర్యల నిమిత్తం పై అధికారులకు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు.

అక్రమ మొరం రవాణాకు తెరలేపిన మొరం మాఫియా

కొన్ని రోజులుగా స్తబ్దంగా ఉన్న మొరం మాఫియా శనివారం, ఆదివారాల్లో అధికారులు ఎవరూ ఉండరు అనే ధీమాతో మొరం అక్రమ రవాణాకు తెరలేపారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో నూతన గృహ నిర్మాణాలు పుంజుకోవడం గత కొంతకాలంగా మొరం రవాణాకు అధికారులు అనుమతులు ఇవ్వకపోవడం మార్కెట్లో మొరమ్‌కు డిమాండ్ నెలకొంది. ఇదే అదునుగా భావించిన మొరం మాఫియా శని, ఆదివారాల్లో అధికారుల కళ్ళు గప్పి అనుమతులు లేకుండా అక్రమ మొరం రవాణా చేసేందుకు తెర లేపారు. ఇకనైనా పోలీసులు, రెవెన్యూ అధికారులు ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా వనరులు అక్రమంగా తరలకుండా గట్టి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



ఆర్థిక సంఘం నిధుల, పనుల ప్రణాళికపై సభ ఏకగ్రీవ తీర్మానం



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ ధఫెదర్ శోభ

నవతెలంగాణ-కామారెడ్డి

వచ్చే ఆర్థిక సంవత్సరంలో 15వ ఆర్థిక సంఘం నిధుల కింద చేపట్టవలసిన పనులపై రూపొందించిన ఆర్థిక ప్రణాళికను సభ ఏకగ్రీవంగా తీర్మానించిందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ధఫెదర్ శోభ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో 2024-25 సంవత్సరంలో 15 ఆర్థిక సంఘం కింద వచ్చిన రూ.2 కోట్ల 90 లక్షల 4 వేలతో చేపట్టవలసిన పనులపై జిల్లా పరిషత్ ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శోభ మాట్లాడుతూ.. 15వ ఆర్థిక సంఘం నిధులలో 60శాతం టైడ్ గ్రాంట్‌గా, కోటి 74లక్షల 2వేలతో పారిశుధ్యం, మంచినీటి పనులు చేపట్టుటకు సభ తీర్మానించిందన్నారు. వాటితోపాటు 40శాతం అన్-టైడ్ గ్రాంట్ క్రింద కోటి 16లక్షల 2వేల రూపాయలతో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, గ్రంధాలయాలు, శౌచాలయాలు, కిచెన్ షెడ్లు, ఆర్.ఓ ప్లాంట్లు, సి.సి.రోడ్ల వంటి పనులు చేపట్టుటకు జిల్లా పరిషద్ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్ ప్రతిపాదిస్తూ తీర్మానము ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా పరిషద్ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్, జెడ్పి ముఖ్య కార్యనిర్వహణాధికారి సాయగౌడ్, దోమకొండ జడ్పీటిసి తిరుమలగౌడ్, రాజంపేట జెడ్పీటిసి కొండా హనుమాన్లు, తాడ్వాయి జెడ్పీటిసి రమాదేవి, బాన్సువాడ జెడ్పీటిసి, మాచారెడ్డి జెడ్పీటిసి రామ్‌రెడ్డి, గాంధారి జెడ్పీటిసి శంకర్‌కో, ఆప్షన్ సభ్యులు మొహినుద్దీన్ తదితర సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల సేవలు అభినందనీయం



సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

గ్రామ అభివృద్ధికి సర్పంచ్, జీపీ పాలకవర్గం చేసిన కృషి అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. పెద్దకొడప్‌గల్ మండలం కాటేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందిన ఆ గ్రామ సర్పంచ్ బోద్నం విఠల్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ.. అధికార పార్టీ బిఆర్‌యస్ ఆగడాలను తట్టుకుని సర్పంచ్ సమయస్ఫూర్తితో ప్రజలందరికీ సేవాలు అందించారని కొనియాడారు. పదవీ విరమణ పొందినా సర్పంచ్ విఠల్ ప్రజలకు సేవ చేస్తూనే ఉండాలని, ఆయన అమూల్యమైన సలహాలు, సూచనలు అందించి గ్రామాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఐదేళ్ల తన పాలనకు సహకారం అందించిన నాయకులకు, అధికారులకు, ప్రజలకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొహిద్దిన్ పటేల్, సింగిల్ విండో డైరెక్టర్లు పెంటయ్య, గంగాగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగులాగౌడ్, రసూల్ పటేల్, బుగుడాల హన్మాండ్లు, సోంపేట సాయులు, అబ్బన్ బోయిన విజయ్, చాంద్ పాషా, ఇస్మాయిల్ పటేల్, నీరుడి అశోక్, బందిగి పర్వయ్య, సర్వగల్ల రాంచందర్, ఆకుల రాంచందర్, చౌటకురి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభలకు వెళ్తున్న ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలి



వినతి పత్రం అందజేస్తున్న టీపీటీఎఫ్ ప్రతినిధి

నవతెలంగాణ-కామారెడ్డి

ఈ నెల 11, 12 తేదీలలో ఖమ్మంలో జరిగే టీపిటిఎఫ్ విద్యా వైజ్ఞానిక మహాసభలకు రాష్ట్ర ప్రభుత్వం ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించిందని టి పి టి ఎఫ్ నాయకులు అనిల్ తెలిపారు. శనివారం ఈ ప్రతులను కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేసి జిల్లా నుండి పాల్గొనే ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని టీపిటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. వైజ్ఞానిక మహాసభలకు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు.

సీఐకి సన్మానం



సీఐని సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-సదాశివనగర్

కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మండల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ సంతోష్ గౌడ్‌ను శాలువతో లింగంపల్లి గ్రామ అధ్యక్షుడు లింగారావు సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫోర్స్ మెంబర్స్ రాజశేఖర్ రెడ్డి సంతోష్ శెట్టి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

రిటైర్డ్ ఉపాధ్యాయునికి కలెక్టర్ సన్మానం



రిటైర్డ్ ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-మద్నూర్

పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మద్నూర్ మండల కేంద్రానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు వడ్డె బస్లింగ్‌ను కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సన్మానించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విద్యాశాఖ జిల్లా అధికారి రాజు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు దామోదర్ రెడ్డి జిల్లా పిఆర్టియు ప్రధాన కార్యదర్శి కుశాల్ ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సన్మానం చేయడం పట్ల కుటుంబీకులు హర్షం వ్యక్తం చేశారు.

పాత కేసుల విచారణ సత్వరం చేపట్టాలి



మాట్లాడుతున్న సీఐ నరేష్

నవతెలంగాణ-జుక్కల్

పాతకేసుల విచారణ సత్వరం చేపట్టి పెండింగ్ లేకుండా చేయాలని బిచ్కుంద సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరేష్ అన్నారు. శనివారం మండలంలోని పోలీస్టేషన్‌ను ఆకస్మికంగా రికారులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ నరేష్ మాట్లాడుతూ.. పోలీస్టేషన్‌లో నిర్భయంగా వచ్చి ఫిర్యాదులు చేయాలని, ఫ్రెండ్లీ పోలీస్‌లో భాగంగా ప్రజలకు ఇందుబాటులో ఉంటు శాంతిభద్రతలను కాపాడి విధులు నిర్వహించాలన్నారు. అసాంఘిక కాక్యకలాపాలు చేసే వారిని ఉపేక్షించేది లేదని తెలిపారు. మట్కా, పేకాట అడిన వారికి, అడించే నిర్వహకులకు చట్టంలోబడి చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. సైబర్ నేరాలను అరికట్టించేందుకు స్మార్ట్ ఫోన్‌లలో వచ్చె మేసేజ్‌లకు స్పందించి డౌన్‌లోడ్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారం ఇవ్వవద్దని పేర్కోన్నారు. కార్యక్రమంలో సీఐ నరేష్, ఎస్సై సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కిడ్నాప్ అంటూ వస్తున్న ప్రచారాలు నమ్మవద్దు : ఎస్ఐ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ, రూమర్స్ ఆఫ్ కిడ్నాపింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. మండలం లో ని అర్గుల్ జక్రాన్ పల్లి జడ్పిహెచ్ఎస్ హైస్కూలలో విద్యార్థినీ విద్యార్థులకు రోడ్ సేఫ్టీ గురించి, వాట్సాప్ లో వస్తున్న రూమర్ కిడ్నాపింగ్ గురించి అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ఎస్ఐ తిరుపతి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

416.60క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం వేలం

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలంలో రెండు సంవత్సరాల క్రితం అక్రమంగా పట్టుబడిన పిడిఎస్ బియ్యం శనివారం బోధన్ తహసిల్దార్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించారు. ఈ బహిరంగ వేలంలో ఏడుగురు వ్యాపారులు పాల్గొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ధర ప్రకారం అధిక వేలంపాట పాడిన వారికి అధికారుల ఆదేశాల మేరక బియ్యం అప్పగిస్తామని తహసీల్దార్ గంగాధర్ తెలిపారు. 416.60 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం బహిరంగ వేలం వేసినట్లు తహసీల్దార్ తెలిపారు.


మాట్లాడుతున్న తహసీల్దార్

గృహజ్యోతి లబ్ధిదారుల ఎంపిక

నవతెలంగాణ-ముప్కాల్

ప్రజాపాలన గృహజ్యోతి దరఖాస్తులపై మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం అంగన్ వాడి టీచర్లు, ఐకేపీ, ఆశ వర్కర్లు కలిసి సర్వే కార్యక్రమం చేపట్టారు. అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఉన్నతాధికారులకు నివేదికను పంపడం జరుగుతుందని ఎంపీడీవో దామోదర్ పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు అమిన బేగం, జ్యోతి, వాణి, వరలక్ష్మీ ఐకేపీ సీసీ కావ్య, అరుణ, భాగ్యలక్ష్మి ఆశ వర్కర్లు ఉమా, అనిత, అమృత, లక్ష్మీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో రైతులకు అన్యాయం

- సామ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు

నవతెలంగాణ-ముప్కాల్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ రైతులకు కన్నీళ్ళు మిగిల్చే విధంగా ఉంది. ఒకవైపు పంట రుణాలపై, మరోవైపు డిసెంబర్ 9న రైతులకు రూ.2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్ఎం మాటే ప్రస్తావించకపోవడం సరైంది కాదు. పంట బోనస్‌కు సైతం బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించలేదు. మొత్తానికి ఇట్టి బడ్జెట్ రైతులకు కన్నీళ్ళు మిగిల్చే విధంగా ఉంది.

సాటాపూర్ సంతకు పూర్వవైభవం

- పెరిగిన క్రయవిక్రయాలు


పశువుల విక్రయాలతో కిక్కిరిసిన సంత

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ సంత పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుంది . ఆసియా ఖండంలోనే ప్రసిద్ధిగాంచిన సాటాపూర్ సంత గత కరోనా సమయం నుంచి తగ్గు ముఖం పడుతూ వచ్చింది. ప్రస్తుతం మహారాష్ట్ర కరీంనగర్ తదితర ప్రాంతాల నుంచి వ్యాపారస్తులు వస్తూ ఉండడంతో ఈ సంతలో క్రయవిక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఈ సాటాపూర్ సంతకు ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సుదూర ప్రాంతాల నుంచి వ్యాపారస్తులు తమ పశువులను విక్రయించడానికి శుక్రవారం రాత్రి ఇక్కడికి వస్తూ ఉంటారు. వారికి వసతులు కల్పించడంతోపాటు పశువులకు దాహం తీర్చడానికి మరింత పెంచాల్సిన అవసరం ఉంది. వాహనాల నిలుపుకోవడానికి స్థలాన్ని కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. ఉదయం నుంచి మూడు గంటల వరకు పశువుల సంత కొనసాగుతూ ఉండాగా, మూడు నుంచి సాయంత్రం ఏడు వరకు కూరగాయల సంత అక్కడే కొనసాగుతూ ఉంటుంది. వేలాదిమంది ఈ పశువుల సంతకు వస్తూ ఉండటంతో వారికి మౌలిక సదుపాయాలను కల్పించాలని వారు కోరుతున్నారు.

బాల్కొండలో కత్తిపోట్ల కలకలం

- ఒకరికి తీవ్ర గాయాలు, మరొకరికి స్వల్ప గాయాలు


దాడికి పాల్పడిన ప్రాంతంవద్ద గుమిగూడిన జనం

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం కత్తి పోట్ల ఘటన కలకలం రేపింది. పాత కక్షలు మనసులో పెట్టుకొని నిందితులు ఈ ఘటనకు పాల్పడ్డారు. ఎస్సై కే.గోపి వివరాల ప్రకారం... మండల కేంద్రంలో వన్నెల్ బి.ఎక్స్ రోడ్డు వద్ద ఓ హోటల్ వద్ద సయ్యద్ రఫీక్ టీ తాగుతుండగా సయ్యద్ సోఫియాన్ (25), సయ్యద్ రిహన్ (28) పాత కక్షలు మనసులో పెట్టుకొని ఒక కత్తితో రఫీక్‌పై దాడి చేశారు. ఈ ఘర్షణలో రఫీక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దాడిని ఆపాడానికి వెళ్లిన అతారొద్దిన్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితులను జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపించినట్టు తెలిపారు.


తీవ్రంగా గాయపడ్డ రఫీక్

మాజీ సర్పంచ్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ-బాల్కొండ

మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలో శనివారం సీనియర్ సిటిజన్ ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచ్ మానేటి తులసి నాగభూషణంకు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి ఆమె చేసిన సేవ, అభివృద్ధి కార్యక్రమాల గురించి కొనియాడారు. కార్యక్రమంలో అధ్యక్షులు అడేవు మనోహర్ , సభ్యులు జక్కు మల్లారెడ్డి, సాయన్న, పరుషాగౌడ్, జి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, బోగ రాంచందర్, నాగేశ్వర్, దేవరెడ్డి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

సీటు కోసం నువ్వా.. నేనా?

- మున్సిపల్ చైర్మన్ పదవికాలం 12 నెలలే
- ఇరువర్గాల పోరు
- అభివృద్ధి కుటుంపడుతుందని ఆందోళన

నవతెలంగాణ-ఆర్మూర్

ఒక సంవత్సరం.. 12 నెలలు .. 365 రోజులు.. ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ పదవిపై ఇరు వర్గాల పోరు... ప్రజల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది.. ఈ ఆసక్తితో పాటు అభివృద్ధి కుంట పడుతుందనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కారు స్టీరింగ్ తిప్పిన హస్తం...

గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఓటమి పాలు కావడం గత కొన్ని ఏళ్ల నుండి కౌన్సిలర్ల మధ్య విభేదాలు చిలికి చిలికి గాలి వానలా మారి అవిశ్వాస తీర్మానానికి దారితీసింది. రెండు సంవత్సరాల క్రితమే అవిశ్వాసం పెట్టేందుకు యత్నించగా అప్పటి మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సముదాయించి నెట్టుకొచ్చారు. గత సంవత్సరం డిసెంబర్ నెల నుండి జరుగుతున్న పరిణామాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పొద్దుటూరు వినయ్ రెడ్డి చైర్ పర్సన్ వర్గీయులు కలవడం, ఎమ్మెల్యే బిజెపి ఓటు వేయని కారణంగా అవిశ్వాసం వీగిపోయినట్లు ఈనెల మూడున ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రెటరీ కలెక్టర్‌కు ఉత్తర్వులు జారీ చేయడంతో ఈనెల 5న చైర్ పర్సన్ తిరిగి బాధ్యతలు స్వీకరించారు.

హైకోర్టును ఆశ్రయించిన ప్రత్యర్థి వర్గం..

గత సంవత్సరం డిసెంబర్ 12న అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెడుతూ కలెక్టర్ నోటీసులు ఇవ్వడ.. జనవరి 4న మున్సిపల్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానం సమావేశం ఏర్పాటు చేయడం, ఈ అవిశ్వాస సమావేశానికి 15 రోజుల ముందుగానే ఆర్డిఓ కౌన్సిలర్లకు నోటీసులు జారీ చేయడం, డిసెంబర్ 29న ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఎక్స్ అఫీషియో సభ్యునిగా దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అయితే అంతకుముందే కౌన్సిలర్లకు నోటీసులు ఇవ్వడంతో ఎమ్మెల్యేకు ఓటు హక్కు లేదనే ప్రచారం జరిగింది. మున్సిపల్ పరిధిలోని పెర్కిట్, మామిడిపల్లి కలుపుకొని 36 మంది కౌన్సిలర్లలో రెండు బై మూడు అంటే 24 మంది కౌన్సిలర్లతో పాటు ఎమ్మెల్యే అవిశ్వాస తీర్మానం కు హాజరు కావడం చకచకా జరిగినవి.. కాగా 24 మంది కౌన్సిలర్లు తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు. ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో మెంబర్‌గా ఓటు వేయకపోవడంతో తీర్మానం వీగిపోయినట్లు ప్రకటించాలని చైర్‌పర్సన్ హైకోర్టును ఆశ్రయించగా పిటిషన్‌ను న్యాయమూర్తి జనవరి 11న కొట్టి వేశారు. ఎమ్మెల్యే ఓటు వేయని కారణంగా అవిశ్వాసం వీగిపోయినట్లు ఈనెల 3న ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ కలెక్టర్‌కు ఉత్తర్వులు జారీ చేశారు. తిరిగి ఈ ఉత్తర్వుల ఆధారంగా చైర్పర్సన్‌గా ఐదున పండిత్ వినీత మళ్లీ బాధ్యతలు స్వీకరించారు.

17 మంది కౌన్సిలర్లతో......

36 మంది కౌన్సిలర్లలో రెండు బై మూడు అనగా 24 మందిని కోరంగా గుర్తించి అవిశ్వాస తీర్మాన సమావేశం నిర్వహించాలి. ఎక్స్ అఫీషియల్ గా ఉన్న ఎమ్మెల్యే ఓటును లెక్కలోకి తీసుకున్నట్లయితే 37 అవుతాయి. ఇందులో రెండు బై మూడు అంటే 25 మందిని కోరం సభ్యులుగా తీసుకొని సమావేశం నిర్వహించాలి. అవిశ్వాస తీర్మానం సమావేశంలో కోరం సభ్యులు 25 మందిలో 17 మంది కౌన్సిలర్లు అనుకూలంగా ఓటు వేస్తే అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లు అవుతుంది. మున్సిపల్ లో 24 మంది కౌన్సిలర్లు అనుకూలంగా ఓటు వేయడం. అవిశ్వాస తీర్మానం నెగ్గినట్టేనని జనవరి 11నాటి తీర్పులో స్పష్టంగా తెలిపినప్పటికీ, ప్రభుత్వం అవిశ్వాస తీర్మానం వీగిపోయిందంటూ ఉత్తర్వులు జారీ చేయడం ఏమిటని ప్రత్యర్థి వర్గం కౌన్సిలర్లు అంటున్నారు. దీంతో ప్రత్యర్థి వర్గం సైతం హైకోర్టును ఆశ్రయించగా ఈనెల 19 లోపు నూతన చైర్ పర్సన్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేయాలని, అప్పటివరకు వైస్ చైర్మన్‌కు చైర్‌పర్సన్ బాధ్యతలు ఇవ్వాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్టు అసమ్మతి కౌన్సిలర్లు శనివారం తెలిపారు. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒక సంవత్సరం పదవి కోసం రాజకీయ విభేదాలతో అభివృద్ధి కుంట పడుతుందని అంటున్నారు.



చదువు.. సంస్కారం నేర్పిస్తున్నారు

- ముఖ్యఅతిథి నర్ర రామారావు
- ఘనంగా ప్రెసిడెన్సీ పాఠశాల 28వ వార్షిక దినోత్సవం
- ఫుడ్‌స్టాల్ ద్వార వచ్చిన డబ్బు స్వచ్ఛంద సంస్థకు అందజేత

నవతెలంగాణ-మోపాల్

శనివారం ప్రెసిడెన్సి ప్రాథమిక పాఠశాల 28వ వార్షిక దినోత్సవ వేడుకలను భూమారెడ్డి కన్వెన్షన్ సెంటర్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్ర రామారావు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనం నుంచి క్రమశిక్షణ, చక్కని విద్యను అందించాలని, ఆడపిల్లలు కూడా మగ పిల్లలతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ఈ పాఠశాలలో చదువుతోపాటు సంస్కారం నేర్చుకొని పిల్లల భవిష్యత్తు బంగారు బాటగా మారుతుందని తెలిపారు. ఇలాంటి విద్యను అందిస్తున్న పాఠశాల చైర్మన్ శమంత, ప్రధానోపాధ్యాయులు పవన్ కుమార్‌ను ఆయన అభినందించారు. అనంతరం పాఠశాలలో జరిగిన ఆట పోటీలలో, చదువులో రాణించిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అలాగే మెడల్స్‌ను బహుమానంగా అందజేశారు. పాఠశాల చైర్మన్ శమంత మాట్లాడుతూ.. చాలామంది తల్లిదండ్రులు బేసిక్స్ పైన ఆలోచించకుండా ఇంటర్మీడియట్ స్థాయినుండే వారి గురించి ఆలోచిస్తు న్నారని అన్నారు. జీరో టు టెన్త్ క్లాస్‌లో వారి మేధస్సు బాగుంటుందని, వాటి పైన దృష్టి పెడితే భవిష్యత్తులో కూడా వారు ఉన్నత స్థాయికి ఎదుగుతారని ఆమె తెలిపారు. చిన్నారులు తయారుచేసిన కళా కృతులను, కొన్ని రకాల ఫుడ్‌స్టాల్స్‌ను కూడా ఏర్పాటు చేసి వాటి ద్వారా వచ్చిన డబ్బులను ఒక ప్రైవేటు స్వచ్ఛంద సంస్థకు డొనేట్ చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ నల్లశ్రావ్య, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.


నర్రారామారావుకు మెమోంటో అందజేస్తున్న పాఠశాల వారు

చదువుతోపాటు ఆటల పోటీలూ అవసరమే

సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ వకులాభరణం వెంకటేశ్వర్

నవతెలంగాణ-ఆర్మూర్

విద్యార్థులకు చదువుతో పటు ఆటల పోటీలు కూడా అవసరమే అని పట్టణ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వకులాభరణం వెంకటేశ్వర్ అన్నారు. మండలంలోని జడ్పిహెచ్ఎస్ కోమన్ పల్లి పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు ఇట్టం గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి బహుమతులను అందజేశారు. సభాధ్యక్షులు ప్రధానోపాధ్యాయులు కవిత విద్యార్థుల ప్రతిభను అభినందించారు. విద్యార్థులకు రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ గురించి పాఠశాలకు విచ్చేసిన సమాచార హక్కు కన్వీనర్ ఘటడి ఆనంద్ వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి, వినోద్ కుమార్, గడ్డి చిన్నయ్య, జై వినోద్ కుమార్ ఏం భగవంతురావు ఏం సాయన్న, ఎస్ రాజేందర్ గౌడ్, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

రక్షణ కల్పించండి

- ప్రయివేటు పాఠశాలల అసోసియేషన్ వినతి


వినతిపత్రం అందజేస్తున్న స్కూల్స్ అసోసియేషన్‌వారు

నవతెలంగాణ-ఆర్మూర్

మండల ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు నలంద ప్రసాద్, కరస్పాండెంట్లు కలిసి కిడ్నాప్ ఉదంతాల మీద పోలీస్ స్టేషన్లో శనివారం ఇంఛార్జి ఆఫీసర్ గునవంత్‌రావు కలిసి పాఠశాలలకు రక్షణగా ఉండాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ స్కూల్ వద్ద పర్యవేక్షణ చేస్తామని, అనుమానితులు కనిపిస్తే ఫిర్యాదు చేయాలని సూచించారు. తల్లిదండ్రులు భయందోనలకు గురికావద్దని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు కాంతి గంగారెడ్డి, భాషిత సుందర్, విద్యా గోపీ కృష్ణ, విద్యా ప్రవీణ్ పవార్ , భారత్ చంద్ర మల్లయ్య, జెంటిల్ కిడ్స్ ప్రకాష్, స్కాలర్స్ వేణు తదితరులు పాల్గొన్నారు.

బోర్గంలో మురుగు కాలువల పూడికతీత

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గం గ్రామంలో శనివారం పారిశుధ్య కార్మికులతో మురికి కాలువల పూడిక పనులను గ్రామ కార్యదర్శి సుమన్ దగ్గరుండి చేయించారు. ప్రత్యేక వారోత్సవాల్లో భాగంగా గ్రామంలోని నీరు నిల్వ ఉండకుండా మురికి కాలువలను శుభ్రం చేసి చెత్తాచెదారాన్ని డంపింగ్ యార్డ్ కు తరలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మండలంలోని కూనేపల్లి గ్రామంలో గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పూర్తిగా కూడుకుపోయిన మురికి కాలువల్లో మట్టిని తొలగించి శుభ్రం చేయించారు.


మురుగుకాలువులు శుభ్రం చేస్తున్న కూలీలు

మాజీ స్పీకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

నవతెలంగాణ-బోధన్

మాజీ స్పీకర్, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా శనివారం బోధన మండల నాయకులు ఆయనకు పుష్పగుచ్చం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిసీసీబి డైరెక్టర్ గిర్ధావర్ గంగారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వి.ఆర్ దేశాయ్, మాజీ రైతు బంధు మండల్ కోఆర్డినేటర్ బుద్దె. రాజేశ్వర్, వైస్ ఎంపీపీ కోట.గంగారెడ్డి, బర్ది పూర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గాండ్ల. రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలంలోని ఖండ్‌గాం గ్రామానికి చెందిన వివాహిత ఆత్మహత్య చేసుకుంది. మనూష (26) కడుపునొప్పి తాళలేక శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని బోధన్ రూరల్ ఎస్ఐ నందిగామ నాగనాథ్ తెలిపారు. మృతురాలి ఒక పాప, బాబు ఉన్నారు. మృతురాలి తండ్రి రాజు పుండ్లిక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

చందూర్‌లో కుస్తీ పోటీలు

- అల్లం ప్రభు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో.

నవతెలంగాణ-వర్ని(చందూర్)

మండలంలోని రెండు రోజులపాటు కొనసాగిన అల్లం ప్రభు జాతర వేడుకల సందర్భంగా శనివారం కుస్తీ పోటీలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కుస్తీ పోటీల్లో చుట్టుపక్కల ప్రాంతాలతోపాటు మహారాష్ట్ర నుంచి మలయోధులు పాల్గొన్నారు. 2001 చివరి కుస్తీ పోటీలో గెలుపొందిన మల్ల యోధునికి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు నగదు అందజేశారు.


పోటీలో తలపడుతున్న మల్లయోధులు

ప్రైవేటు పాఠశాలల మండల కార్యదర్శిగా విద్య ప్రవీణ్ పవర్


నూతక కమిటీ సభ్యులను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో లోటస్ స్మార్ట్ స్కూల్ లో శనివారం మండల ప్రైవేట్ స్కూల్స్ సర్వ సభ్య సమావేశంలో అధ్యక్షులుగా భరత్చంద్ర మల్లయ్య , కార్యదర్శిగా విద్య ప్రవీణ్ పవార్ , స్కాలర్స్ వేణు కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల పర్యవేక్షకులు జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీ భాషిత సుందర్ , కాంతి గంగారెడ్డి తెలిపారు.. ఈకార్యక్రమంలో లో నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ మండలంలో ని ప్రైవేట్ స్కూల్స్ బలోపేతానికి కృషి చేస్తామని, విద్య ప్రమాణాల స్థాయి పెంపునకు కృషి చేస్తామని తెలిపారు. భాత సుందర్, కాంతి గంగారెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో శ్రీ మానస గణేష్ , భార్గవి గోపి కృష్ణ, నలంద ప్రసాద్, జెంటిల్ కిడ్స్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విజయసాయి హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు

- అలరించిన నృత్యాలు

నవతెలంగాణ-బోధన్

పట్టణంలోని విజయసాయి హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విరించి హాస్పిటల్ ఎండి కొంపల్లి మాధవీలత పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. జీవితంలో చదువు ఒకటే ముఖ్యం కాదని చదువుతోపాటు బాధ్యతలు గుర్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పదవ తరగతి విద్యార్థులు ఇష్టపడి చదివి రాబోయే పరీక్షల్లో 10/10 జీపిఏ సాధించి ఉత్తీర్ణత సాధించాలని పేర్కొన్నారు. గత విద్యా సంవత్సరం పరీక్షలలో 10/10 జీపిఎస్ సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు. అనంతరం వారికి నగదు బహుమతి అందించారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎస్ కృష్ణమోహన్, ఐఆర్ చక్రవర్తి, సువర్చల, ప్రసూన, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.


ముఖ్యఅతిథిని సన్మానిస్తున్న స్కూల్ యాజమాన్యం, తదితరులు


డ్యాన్సులు చేస్తున్న విద్యార్థినులు

జాగ్రత్తగా ఉంటూ ప్రాణాలను కాపాడుకోవాలి

- ట్రాఫిక్ ఏసిపి నారాయణ

నవతెలంగాణ-డిచ్‌పల్లి


బైక్ ర్యాలీ చేపట్టిన పోలీసులు, టోల్‌ప్లాజా సిబ్బంది

అతివేగం, మద్యం, రాంగ్ రూట్, హెల్మెట్, సిట్ బెల్ట్, ఫోన్ మాట్లాడుతూ పరిమితికి మించి ద్విచక్ర వాహనాలపై వెళ్ళడం, మూలమలుపుల వద్ద జాగ్రత్తగా ఉంటు వాహనాలు నడపి తమ ప్రాణాలను కాపాడుకోవాలని నిజామాబాద్ ట్రాఫిక్ ఏసిపి నారాయణ అన్నారు. శనివారం డిచ్‌పల్లి టోల్ వే ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇందల్ వాయి మండల కేంద్రంలోని టోల్ ప్లాజా నుండి డిచ్ పల్లి మండలంలోని సుద్దపల్లి సీఎంసీ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్ కుమార్, రూట్ ఆపరేషన్ మేనేజర్ వీరజ్, మేనేజర్ వీరబాబు, టోల్ ప్లాజా మేనేజర్ చలపతి రావు, సేఫ్టీ మేనేజర్ సతీష్ పానుగంటి, ఆపరేషన్ మేనేజర్ వీరజ్, మెయింటెనెన్స్ మేనేజర్ వీరబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

గన్నారంలో ఉమ్మడి జిల్లా వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-డిచ్‌పల్లి


సన్మానిస్తున్న పలువురు

ఇందల్ వాయి మండలంలోని గన్నారం గ్రామం లోని నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల వాలీబాల్ టోర్నమెంట్ శనివారం ప్రారంభించారు. టోర్నమెంట్ నిర్వహణకు తాజా మాజీ సర్పంచ్ కుంట మోహన్ రెడ్డి, ఇతరులు ముందుకు వచ్చి భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ కుంట మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. యువతకు క్రీడలను ప్రోత్సహించడానికి ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ టోర్నమెంట్ కు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని యూత్ సభ్యులు, నిజామాబాద్ జిల్లా వాలీబాల్ సెలక్షన్ కమిటి సభ్యులకు, వివిధ గ్రామాల నుండి టోర్నమెంట్ లో పాల్గొన్న పిఈటీలకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.

మనబడి.. పనుల్లో వెనుకబడి

- నిలిచిన మన ఊరు-మన బడి పనులు
- బిల్లులు మంజూరు కాక అర్ధాంతరంగా ఆగిన పనులు
- పలుచోట్ల నిధులున్నా టెండర్‌లు రాక ఆగిన వైనం
- లింగంపేట్‌లో వరండాలోనే చదువులు
- బోధన్‌లో 774 మంది విద్యార్థులకు ఒకటే టాయిలెట్

నవతెలంగాణ-లింగంపేట్/బోధన్/భీంగల్


లింగంపేట్‌లో శిథిలావస్థకు చేరిన బాలికల ఉన్నత పాఠశాల

'మన ఊరు, మన బడి'.. ప్రభుత్వ స్కూళ్లలో సౌకర్యాలు మెరుగుపరిచి కార్పోరేట్ హంగులతో తీర్చిదిద్దే లక్ష్యంతో గత ప్రభుత్వం హయాంలో ప్రారంభించిన పథకం. ఉన్నతమైన లక్ష్యంతో ప్రారంభించిన ఈ పథకం.. అమల్లో మాత్రం అడ్డంకులు ఎదురవుతున్నాయి. తక్కువ బడ్జెట్‌లో చేపట్టాల్సిన పనులు పూర్తవగా.. 20-30 లక్షలకు మించి బడ్జెట్‌తో చేపట్టాల్సిన పనులు మాత్రం ఆగుతూ, సాగుతూ నడుస్తున్నాయి. పలు చోట్ల నిధులున్నా.. టెండర్‌లకు ఎవరూ రాకపోగా.. మరికొన్ని చోట్ల చేపట్టిన పనులకు బిల్లులు మంజూరు కాకపోవడంతో అర్ధంతరంగా నిలిచిపోయాయి. కొత్త ప్రభుత్వం నిధులు మంజూరుచేయడంతో పాటు, టెండర్‌ల దశలో ఉన్నవాటి అంచనాలు పెంచి పనులు చేపట్టే విధంగా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 1257 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 717 ప్రాథమిక పాఠశాలు, 216 ఉచ్ఛతర పాఠశాలలో 324 ఉన్నత పాఠశాలలో ఉన్నాయి. ఇందులో ఒక లక్షా నలభై ఆరు వేల మంది విద్యార్థులు చదువుతున్నారు.

కామారెడ్డి జిల్లాలో మన ఊరు మనబడి కింద 592 పాఠశాలలను పాఠశాలలో మౌలిక వసతులు మరుగుదొడ్లు తాగునీరు విద్యుత్ బల్లలు బోర్డులు ప్రహరి గోడ శిథిలా వ్యవస్థకు చేరిన భవనాలు గుర్తించి పాఠశాలలను ఎంపిక చేశారు. ఇప్పటివరకు 283 పాఠశాలలో నామమాత్రంగా పనులు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. మరో 200 పాఠశాలలో ఇప్పటివరకు మన ఊరు మనబడి కింద పనులు ప్రారంభించలేదు. 235 పాఠశాలలో గాను 30 లక్షల లోపు నిధులు మంజూరు చేశారు. కానీ ఇప్పటివరకు 150 పాఠశాలల్లోనే మరమ్మతులు చేపట్టి గాలికి వదిలేశారు. అదేవిధంగా కోటి రూపాయలకు పైగా 16 పాఠశాలలను ఎంపిక చేయగా కేవలం 9 పాఠశాలలో పనులు జరుగుతున్నాయి. కామారెడ్డి జిల్లాలోని సగానికి పైగా పాఠశాలలో వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు.

ప్రారంభం కాని పనులు

లక్ష్యం మంచిదైనా క్షేత్రస్థాయిలో పనులు పూర్తికాలేదు. మరుగుదొడ్లు, మూత్రశాలలో తాగునీటి వసతి కల్పించిన దాఖలాలు లేవు. ప్రహరి, వంటగదులు, స్కూల్ బిల్డింగ్‌లు శిథిలావస్థకు చేరినా ఇప్పటివరకు నూతన భవనాలు చేపట్టిన దాఖలు లేవు. లింగంపేట మండలం 84 పాఠశాలలు ఉన్నాయి. ఇందులో 27 పాఠశాలలు మన ఊరు మనబడి కింద ఎంపిక చేశారు. 20 పాఠశాలలో నామమాత్రంగా పనులు చేసి చేతులెత్తేశారు. లింగంపేట్ మండల కేంద్రంలోని బాలికలు ఉన్నత పాఠశాల పూర్తిగా శిథిలవస్తు చేరుకోవడంతో పలుమార్లు జిల్లా సర్వసభ సమావేశంలో జెడ్పిటిసి సభ్యురాలు ఏలేటి శ్రీలత సంతోష్ రెడ్డి జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. నూతన భవనం నిర్మాణం చేపట్టాలని పలుసార్లు రాష్ట్ర జిల్లా స్థాయి అధికారులకు విన్నవించారు. మన ఊరు మనబడి కింద నిధులు కోటి రూపాయలు మంజూరైనా టెండర్లకు కాంట్రాక్టర్లు రాకపోవడండం గమనార్హం. దీంతో శిథిలావస్థకు చేరుకున్న పాఠశాలలోనే విద్యా బోధన చేపడుతున్నారు. 280 మంది విద్యార్థినిలు పాఠశాలలో చదువుతుండగా.. పాఠశాల ఎప్పుడు కూలిపోతదని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఒకవైపు పెచ్చులూడిపోతుండటంతో వర్షాలు పడ్డప్పుడల్లా పిల్లలు స్కూల్‌కు డుమ్మా కొట్టాల్సిన పరిస్థితి నెలకొంది. బాలుర ఉచితర పాఠశాలకు కోటి రూపాయలు నిధులు మంజూరైనా టెండర్లు వేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. మండలంలో ఇప్పటివరకు ఏడు పాఠశాలలో టెండర్లు రాక పనులు ప్రారంభించిన దాఖలు లేవు.

టెండర్ల కోసం ముందుకు రావడం లేదు
రవితేజ. ఆర్‌అండ్‌బి ఏఈ. లింగంపేట్

మండలంలో మన ఊరు మనబడి కింద కోటి ఉన్నత పాఠశాలకు కోటి రూపాయలు నిధులు మంజూరైయ్యాయి. అయినా ఇప్పటివరకు టెండర్లకు ఎవరు ముందుకు రావడం లేదు. పలుమార్లు టెండర్లకు పిలిచినా ఎవరూ రాలేదు. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకు వచ్చాం.

ఒకే గదిలో 54 మంది విద్యార్థులు
సాయన్న. ప్రధానోపాధ్యాయులు. రాంపూర్(లింగంపేట్)

మన ఊరి మనబడి కింద నూతన గదులు నిర్మాణం చేపడతామని ఉన్న భవనాన్ని కూల్చివేశారు. ఇప్పుడు ఒకే గదిలో వరండాలో 54 మంది విద్యార్థులకు విద్య బోధన చేపడుతున్నాం. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.


లింగంపేట్ మండలం రాంపూర్‌లో ఒకే తరగతి గదిలో 54 మంది విద్యార్థులు

కూల్చివేసి.. కట్టలేక చేతులెత్తేసి


భవనం నిర్మించేందుకు చదును..


కట్టలేకపోవడంతో వరండాలో చదువులు

పై ఫొటో లింగంపేట్ మండలంలోని రాంపూర్ గ్రామంలోనిది. ఉచితర పాఠశాలలో మన ఊరు మనబడి కింద నూతనంగా గదులు నిర్మాణం చేపట్టాలని 34 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారు. దీంతో కాంట్రాక్టర్ ముందుకు రాకపోవడం ఎస్ఎంసి కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు పనులు చేయడానికి ముందుకు వచ్చారు. శిథిల వ్యవస్థ చేరుకున్న పాఠశాల భవనాన్ని కూల్చివేశారు. నూతన భవన నిర్మాణానికి మార్కింగ్ చేశారు. సంవత్సరమైనా ఇప్పటివరకు నూతన భవన నిర్మాణం చేపట్టకపోవడం ఒకే గదిలో 54 మంది విద్యార్థు ఇరుకుగా ఉండడంతో వరండాలో కొంతమంది విద్యార్థులతో విద్యా బోధన చేపడుతున్నారు. ఒకవైపు సిమెంటు, ఐరన్ ధరలు పెరగడం మరోవైపు మన ఊరు మనబడి కింద ఎంపికైన పాఠశాలలు పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. కొత్త ప్రభుత్వం చొరవ చూపి పనులు ముందుకు తీసుకువెళ్లేలా చూడాలని కోరుతున్నారు.


రాంపూర్‌లో పాత భవనం కూల్చి వదిలేసిన వైనం


లింగంపేట్‌లో శిథిలావస్థకు చేరిన స్కూల్ బిల్డింగ్

774 మంది విద్యార్థులకు రెండే టాయిలెట్లు

- నిధులు రాక నిలిచిన పనులు

నవతెలంగాణ-బోధన్

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల(జేసీ) విద్యార్థులు టాయిలెట్ లేక తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.

ఈ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలో విద్యాబోధన జరుగుతుంది. 358 మంది బాలురు, 416 మంది బాలికలు చదువుకుంటారు. అయితే ఈ పాఠశాలలో గతంలో నిర్మించిన టాయిలెట్లు శిథిలావస్థకు చేరడంతో ప్రభుత్వం పాఠశాల ఆధునీకరణకు మన ఊరు- మన బడి పథకంలో పాఠశాలను ఎంపిక చేసింది.ఈ పాఠశాలలో ప్రస్తుతం 774 మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. గతంలో బాల,బాలికల కోసం వేరు వేరుగా నిర్మించిన టాయిలెట్లు శిథిలవస్థలో చేడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతూ వాటినే ఉపయోగిస్తున్నారు. మన ఊరు - మన బడి పథకంలో విద్యార్థినుల సౌకర్యార్థం టాయిలెట్ నిర్మాణం చేపట్టారు. అయితే శాసనసభ ఎన్నికలు రావడం, సకాలంలో నిధులు మంజూరికాక, పలు సాంకేతిక కారణాలతో రావలసిన నిధులు మంజూరి కాకపోవడంతో కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే నిలిపివేశారు. దాంతో 416 మంది విద్యార్థినులు ప్రస్తుతం ఉన్న ఒకే టాయిలెట్‌ను ఉపయోగిస్తున్నారు. అందరు ఒకేసారి వెళ్లడానికి ఇబ్బందులు కావడంతో ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న సమయంలో మధ్యలో టాయిలెట్ కు వెళ్తున్నారు. దాంతో ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠాలపై వారు ఏకాగ్రత నిలపలేకపోతున్నారు. మధ్యమధ్యలో బాత్‌రూం వెళ్లాల్సి వస్తుందని నీళు తాగడం ఆపేస్తున్నారు. దీంతో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు.

ఈ పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం మన ఊరు - మన బడి పథకంలో 56 లక్షల రూపాయల నిధులు మంజూరి చేసింది. ఈ నిధులతో పాఠశాలలో కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, తరగతి గదుల మరమ్మత్తులు, కరెంటు మరమ్మత్తులు, భవనానికి రంగులు వేయాల్సి ఉంది. కాని ప్రస్తుతం టాయిలెట్ నిర్మాణం పనులు మాత్రమే ప్రారంబించి అర్ధాంతరంగా వదిలేశారు. మిగతా ఏ పనులు చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రస్తుతం కొన్ని తరగతి గదుల్లో కరెంటు తీగలు, ఫ్యాన్ లు ధ్వంసం కావడంతో వెలుతురు సరిగా లేక, ఫ్యాన్ లు లేక ఉక్కపోతతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. అంతేకాకుండా విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన డిజిటల్ టీవీ కరెంటులేక మూతపడింది. కిచెన్ షెడ్ పైకప్పు రేకులు శిథిలమశడంతో వాటిని తొలగించారు. పైకప్పు రేకులు లేకపోవడంతో ఆహారంలో చెత్త చెదారం పడే అవకాశం ఉంది. డైనింగ్ హాల్ లేక విద్యార్థులు మట్టి నేలపై కూర్చొని దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడుతూ భోజనం చేస్తున్నారు. ఇన్ని సమస్యలతో పాఠశాలకు హాజరవుతున్న విద్యార్థులు ఎలా విద్యాభ్యాసం చేస్తారో అధికారులకే తెలియాలి. ప్రభుత్వం నియోజకవర్గాలకు 10 కోట్ల చొప్పున నిధులను విడుదల చేసింది. ఈ ఆర్థిక సంవత్సరం వరకు నిధుల వినియోగం గడువు ముగిసే అవకాశం ఉంది. దాంతో ఈ నిధులనుండి ఈ పాఠశాల అభివృద్ధికి కావలసిన నిధులు వెచ్చించాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యాశాఖను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్న బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి తక్షణమే స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.


బోధన్‌లో నిధులు లేక నిలిచిన మరుగుదొడ్డి నిర్మాణం


దీంతో ఒక్కటే ఉన్న పాత మరుగుదొడ్డినే వినియోగిస్తున్న విద్యార్థులు


భీంగల్‌లో నిర్మాణంలో ఉన్న పాఠశాల భవనం

సా...గుతున్న నిర్మాణ పనులు

- పురాతన భవనంలోనే తరగతులు
- నిలిచిన మన ఊరు మనబడి పనులు

నవతెలంగాణ-భీంగల్

విద్యా వ్యవస్థను పటిష్టపరిచేందుకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రణాళికలు కొన్నిచోట్ల ఆచరణకు నోచుకోవడం లేదు. ఇందుకు ఉదాహరణ భీంగల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల పరిస్థితి. ఈ పాఠశాల ప్రస్తుతం పూర్తి శిథిలావస్థకు చేరి పైకప్పులు ఊడి పడుతున్నాయి. అయినా గత్యంతరం ఇక్కడే కాలం వెళ్లదీస్తున్నారు. అప్పటి ప్రభుత్వం మన ఊరు మనబడి ద్వారా ఈ పాఠశాలలో మూడంతస్తుల భవన నిర్మాణానికి 77 లక్షల 74 వేల 378 రూపాయలను నిధులను మంజూరు చేయగా అప్పటి మంత్రి ,ప్రస్తుత ఎమ్మెల్యే దీని పనులకు శంకుస్థాపన చేయగా పనులు కూడా సాగి మొదటి స్లాబు నిర్మాణ పనులు సుమారు 25 శతం పూర్తయ్యాయి.కానీ అప్పటి నుండి పనులు చేపట్టకపోవడంతో అక్కడ పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. చుట్టూ గోడలు కూడా నిర్మించలేకపోవడంతో పందులు తిరుగుతున్నాయి.

పాఠశాలపై పట్టింపు కరువు..

భీంగల్ పట్టణ కేంద్రంలోని బస్టాండ్‌కు కొన్ని అడుగుల దూరంలోనే ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉంది. ఈ పాఠశాలలో 101 మంది విద్యార్థినిలు 60 మంది విద్యార్థులు మొత్తం 161 మందివి విద్యను అభ్యసిస్తున్నారు. ఈ పాఠశాల భవనం 1942లో నిర్మించడంతో ప్రస్తుతం పూర్తి శిథిలావస్థకు చేరుకుంది. అప్పటినుండి ఎందరో మంది విద్యావేత్తలుగా తీర్చిదిద్దిన ఈ విద్యాలయం పై పట్టింపు కరువైంది. వర్షాకాలం వచ్చిందంటే పైకప్పుల నుండి వర్షపు నీరు ఉరవడంతో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు. తరాలు మారిన తలరాత మారలేదన్నట్లుగా ఈ పాఠశాల పరిస్థితి ఉంది. ఎన్నో ప్రభుత్వాలు మారిన పాఠశాలలో మాత్రం సమస్యలు పరిష్కరించబడలేక పోతున్నాయి. పాఠశాలలో ఉన్న కొద్ది మాత్రం గదులలో తరగతి గదులు అనుకున్న సాగించగా వీటిలో రెండు గదులను మరో సంస్థ వారు వాడుకుంటున్నట్లు సమాచారం.

ఒంటికి రెంటికి బయటకే..

పాఠశాలలో మూత్రశాలలు మరుగుదొడ్లు సౌకర్యవంతంగా లేకపోవడంతో విద్యార్థులు ఒంటికి రెంటికి బయటకి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇక్కడ మూత్రశాలలో మరుగుదొడ్లు నూతనంగా నిర్మించేందుకు మన ఊరు మన బడి 6 లక్షల 36 వేల 745 రూపాయలు కేటాయించగా పనులు మాత్రం ఇప్పటికీ ఇక్కడ ప్రారంభించకపోవడంతో విద్యార్థులకు అవస్థలు మాత్రం తప్పడం లేదు. ఫలితంగా విద్యార్థులు బస్టాండ్ పరిసర ప్రాంతానికి వెళ్లాల్సి వస్తుంది. ఇక్కడ మధ్యాహ్న భోజనానికి కిచెన్ షెడ్డు కూడా లేకపోవడంతో ఇక్కడ ఉన్న శిథిలావస్థ గదినే వాడుకుంటున్నారు.